RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 28 అక్టోబర్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:128



# ప్రజాబలం

28 అక్టోంబర్ 2026 బుధవారం


## ఫెడరల్ ఫ్రంట్ సాధ్యమేనా

జాతీయ రాజకీయాల్లో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయ శక్తులను ఒకే తాటిపైకి తెచ్చేందుకు భారత రాష్ట్ర సమితి అధినేత కే.చంద్రశేఖర్ రావు మళ్లీ వేగంగా పావులు కదుపుతున్నారని కేటీఆర్ సంకేతాలు ఇచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి నియంత్రణను, దర్యాప్తు సంస్థల దూకుడును ఎదుర్కొనేందుకు ఒక పటిష్టమైన ఫెడరల్ ఫ్రంట్ లేదా రీజినల్ అలయన్స్ అవసరమనే చర్చను బీఆర్ఎస్ తిరిగి తెరపైకి తెచ్చింది. ముఖ్యంగా ఏపీలో అధికారం కోల్పోయిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ లాంటి బలమైన ప్రాంతీయ దిగ్గజాలతో మళ్లీ టచ్‌లోకి వెళ్లేందుకు గులాబీ దళపతి గ్రౌండ్ వర్క్ సిద్ధం చేస్తున్నట్లు పొలిటికల్ సర్కిళ్లలో చర్చ సాగుతోంది. ఈ ప్రాంతీయ కూటమి ప్రయత్నంలో కేసీఆర్‌తో కలసి రావడానికి ఏ పార్టీకి ఎంతవరకు సానుకూలత ఉందనేది ఇప్పుడు ఆసక్తికరమైన అంశం. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య మొదటి నుంచి సత్సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధికారం కోల్పోయాక, అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి రాజకీయ ఒత్తిడి పెరిగిన తరుణంలో జగన్–కేసీఆర్‌లు ఒకరికొకరు మద్దతుగా నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లను తట్టుకోవడానికి, పార్లమెంట్ పరిధిలోనూ ప్రాంతీయ బలాన్ని ప్రదర్శించడానికి ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికపైకి రావడం ఇరు పార్టీలకు రాజకీయంగా ఊరటనిచ్చే అంశం. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఈ థర్డ్ ఫ్రంట్ మోడల్‌కు ప్రధాన భాగస్వామిగా మారే అవకాశాలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో కలస్తున్నా.. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నేతలు మమతా బెనర్జీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా లేరు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ తన పెద్దన్న పాత్రను రుద్దడాన్ని దీదీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ పార్టీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి, అలాగే బెంగాల్ వేదికగా కేంద్ర ప్రభుత్వంతో సాగిస్తున్న పోరాటంలో ప్రాంతీయ మిత్రుల మద్దతు పొందేందుకు మమత–కేసీఆర్‌ల వ్యూహాలు సులువుగా సరిపోతాయి. గతంలో కూడా కేసీఆర్ కలకత్తా వెళ్లి మమతా బెనర్జీతో జరిపిన భేటీలు, ఆ తర్వాత రూపొందించిన ఫెడరల్ ఫ్రంట్ కార్యాచరణ ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా కాంగ్రెస్‌పై పూర్తిగా ఆధారపడటానికి సిద్ధంగా లేరు. ఎస్పీకి ఉన్న యాదవ–ముస్లిం ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే, జాతీయ స్థాయిలో బీజేపీని ఢీకొట్టేందుకు బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని ఆయన కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోతున్నారంటూ కేటీఆర్ చేసిన ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బలహీనపడుతోందని, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వైఫల్యాలు దేశంలో మరో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని తెస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషిస్తారన్న సంకేతాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్నాయి.కొంతకాలంగా జాతీయ స్థాయిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. కేంద్రంలో అధికార బీజేపీ సంకీర్ణ కూటమిపై ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండీ' కూటమిలో సమన్వయ లోపాలు బయటపడుతున్నాయి. దీంతో జాతీయ స్థాయిలో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయం కోసం ప్రాంతీయ పార్టీలు చూస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు కేసీఆర్ తన అనుభవం, జాతీయ రాజకీయాలపై ఉన్న పట్టును ఉపయోగించుకోవాలని వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రాంతీయ ఆత్మగౌరవ నినాదంతో ఇతర ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే దిశగా తెరవెనుక కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.కేటీఆర్ చేసిన ఈ ప్రకటన వెనుక కేవలం ఢిల్లీ పీఠాన్ని ప్రభావితం చేయడమే కాదు.. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత కొంత నైరాశ్యంలో ఉన్న కేడర్‌ను ఉత్తేజపరచడానికి ఇదొక స్ట్రాటజీ అయి ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కేసీఆర్ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పుతారనే ప్రచారం మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అలాగే, రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే నినాదంతో శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసే ప్లాన్ ఇది.అఖిలేష్ పాల్గొనడం, రైతు సమస్యలు, ఫెడరలిజంపై ఒకే విధమైన విధానాలను పంచుకోవడం వల్ల కేసీఆర్ పిలుపునిస్తే కలసి నడిచే ప్రధాన నాయకులలో అఖిలేష్ యాదవ్ ముందువరుసలో ఉంటారని భావించవచ్చు. ఒడిశాలో సుదీర్ఘకాలం పాలించి ఇటీవల ప్రతిపక్షంలోకి వచ్చిన బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ వైఖరి ఇక్కడ చాలా కీలకమైనది. గతంలో సమాన దూరం పాటించిన బీజేడీ, ఇటీవల ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఎన్డీయేతో సంబంధాలను పూర్తిగా తెంచుకుంది. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రాంతీయ నిధుల సాధన కోసం కఠిన వైఖరి అవసరమని భావిస్తున్న నవీన్ పట్నాయక్, కేంద్రానికి కౌంటర్ ఇచ్చేందుకు ఈ ప్రాంతీయ వేదికకు మద్దతిచ్చే అవకాశాలను కొట్టిపారేయలేమని అంటున్నారు. ప్రాంతీయ పార్టీలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తేవడం వెనుక ఉన్న ముఖ్య ప్రణాళిక రాజకీయ రక్షణ . నిధుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వ వివక్షను ప్రశ్నించడం, సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థల వాడకంపై ఉమ్మడిగా పార్లమెంట్ లోపల, బయటా నిరసనలు తెలపడం ద్వారా కేంద్రంపై తీవ్ర రాజకీయ ఒత్తిడి తెవచ్చని వీరు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ కేసీఆర్ అనుకున్నట్లుగా ఈ ప్రాంతీయ దిగ్గజాలందరినీ ఒకే వేదికపైకి తీసుకురాగలిగితే, జాతీయ స్థాయిలో మూడో కూటమి మళ్లీ కీలకమైన శక్తిగా అవతరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ప్రస్తుత పంటను అన్ని విధాలా కాపాడాలి...
## యాసంగిలో వరి సాగు చేయవద్దు...

**రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కరువు పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**వచ్చే ఏడాది జూలై వరకు త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు**

**నీటి సంరక్షణ పనులు విస్తృతంగా చేపట్టాలి**






**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 27:**ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వానాకాలం పంటను అన్ని విధాలా కాపాడాలని, రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులతో ఎల్‌నినో పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, మిషన్ భగీరథ, వ్యవసాయం, భూగర్భ జలాలు, మార్కెటింగ్, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు తమ శాఖల ప్రస్తుత పరిస్థితులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరువు పరిస్థితులు, మండలాల వారీగా భూగర్భ జలాలు తగ్గుతున్న తీరుపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి, వచ్చే నెలలో భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉండబోతుందనే అంచనాలను ప్రజలకు వివరించాలని, అధికారులు ఎప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

ప్రస్తుతం రైతులు ఎంతో కష్టపడి సాగు చేస్తున్న వానాకాలం పంటను కాపాడేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండవ పంట సాగు చేస్తే రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని రైతులకు స్పష్టంగా వివరించాలని సూచించారు.

**యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం:**

రాబోయే యాసంగి సీజన్‌లో సాగునీటి లభ్యత ఉండే అవకాశం లేదని మంత్రి తెలిపారు. రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు దూరంగా ఉండాలని, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు, కూరగాయలు, ఇతర తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఉద్యాన పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బిందు సేద్యం ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు.

రెండవ పంటకు సంబంధించి స్థానిక పరిస్థితులను బట్టి తక్కువ నీటితో పండే పంటలకు తడులు అందించే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. ఎక్కడా పంట వ్యర్థాలను తగులబెట్టకుండా చూడాలని, పంట వ్యర్థాలు తగులబెట్టిన ఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యం:**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. కిన్నెరసాని నీటిని యాసంగి పంటలకు విడుదల చేయవద్దని, అవసరమైతే మిషన్ భగీరథ త్రాగునీటి అవసరాలకు వినియోగించాలని ఆదేశించారు.

నాగార్జునసాగర్ పరిధిలోని రెగ్యులేటర్లు, షట్టర్లు, పంపిణీ వ్యవస్థలను మూసివేసి, పాలేరు వరకు ప్రధాన కాలువల్లో నీటిని నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలో మూడు పంప్‌హౌస్‌లను వినియోగించి సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేయాలని తెలిపారు.

పాలేరు రిజర్వాయర్ మూడు జిల్లాల త్రాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా నీటి నిల్వలను సమర్థంగా నిర్వహించాలని అన్నారు. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ సమీపంలో ఇసుక బస్తాలతో అడ్డుకట్టను పెంచి సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ ఏడాది నీటి ఆవిరి నష్టాలు, ఇంకుడు నష్టాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సమయాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించాలని, పైపులైన్ల లో లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా చూడాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూలై వరకు త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.

త్రాగునీటిని వాహనాల శుభ్రత, తోటల పెంపకం వంటి అవసరాలకు వినియోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి వినియోగాన్ని క్రమంగా తగ్గించుకునే అలవాటును ప్రజల్లో పెంపొందించాలని సూచించారు.

**పాత త్రాగునీటి పథకాల పునరుద్ధరణకు చర్యలు:**

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడేలా గ్రామాల్లో పాత త్రాగునీటి సరఫరా పథకాలను పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట వ్యక్తిగత బోర్లు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధులు, ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.

**నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలి:**

ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వీబీ–జీ రామ్‌జీ పథకం నిధులతో ఇంకుడు గుంతలు, బోరు రీచార్జి గుంతలు, వ్యవసాయ కుంటలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వీబీ–జీ రామ్‌జీ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాల్సి ఉన్న నేపథ్యంలో, అందుబాటులో ఉన్న సుమారు రూ.7,000 కోట్ల నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు.

**పశుగ్రాసం కొరత నివారణకు చర్యలు:**

గ్రామాల్లో పశుగ్రాసం ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామంలో పచ్చిగడ్డి పెంపకాన్ని ప్రోత్సహించి పశుగ్రాసం కొరతను అధిగమించాలని తెలిపారు. పశువులకు తగినంత నీరు అందించేందుకు అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు పశుగ్రాసం పెంపకం, సరఫరా బాధ్యతలను అప్పగించే అంశాన్ని పరిశీలించి తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

**పత్తి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి:**

పత్తి, ధాన్యం కొనుగోళ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్‌లో పంటలకు లభిస్తున్న ధరల ప్రయోజనం రైతులకు అందేలా చూడాలని, ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్, సిండికేట్లు ఏర్పడకుండా మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు పండించిన పంటలకు సరైన ధర లభించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

**విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలి:**

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాలపై రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, మోటార్లకు ఏర్పాటు చేసిన ఆటో స్టార్టర్లను తొలగించాలని ఆదేశించారు. ఎండిపోయిన బోర్లను వినియోగించకుండా చూడాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో వీధి దీపాలను దశలవారీగా సౌర విద్యుత్‌తో నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నీరు, విద్యుత్ వృథాను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

**పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:**

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలు, గురుకులాల్లోని పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో పరిశుభ్రత పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

1986లో సుమారు 600 గ్రామాలు వరదల కారణంగా ముంపునకు గురైన సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు అందించి అధికారులు సమర్థంగా పనిచేశారని మంత్రి గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత పరిస్థితుల్లోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లాలో 10 మండలాల్లో తీవ్ర కరువు, 7 మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉన్నాయని వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే భూగర్భ జలమట్టాలు సుమారు 2 మీటర్లు తగ్గిపోయాయని పేర్కొన్నారు.

కామేపల్లి, మధిర, ఏన్కూరు, సత్తుపల్లి, ఎర్రుపాలెం మండలాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయని, ఆయా ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు కూడా ఉన్నాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా, లంకాసాగర్ జలాశయాలను నింపుకోవడంతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టుకు కొంతమేర సాగునీరు అందించగలిగామని వివరించారు.

రాబోయే యాసంగి సీజన్‌కు సాగునీరు అందుబాటులో లేదని, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. మధిర, ఏన్కూరు తదితర నాలుగు మండలాల్లో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిక పంపామని, అవసరమైన పశుగ్రాసాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా కొంత ఉపశమనం లభించిందని వివరించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జల మట్టాలు సుమారు 3.5 మీటర్లు తగ్గిపోయాయని పేర్కొన్నారు.

వానాకాలం పంటల సాగులో భాగంగా సుమారు 40 వేల ఎకరాల్లో వరికి బదులుగా ఇతర పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూగర్భ జలాలు మరింత తగ్గకుండా సంబంధిత అధికారులను అప్రమత్తం చేశామని, కొత్తగా బోర్లు వేయకుండా అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు.రాబోయే ఆరు నెలల పాటు త్రాగునీటి సరఫరాకు అవసరమైన నీరు అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 28 అక్టోంబర్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:128

## డిసెంబర్ లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిపై రేవంత్ రెడ్డి సమీక్ష



గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠ ప్రపంచ స్థాయిలో మరింతగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు

ఈ నెల 29న ఢిల్లీలో జరగనున్న కర్టెన్ రైజర్ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని అధికారులను ఆదేశించిన సీఎం

ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుండి నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రోగ్రామ్, ఔత్సాహిక పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు, రక్షా ఎక్స్ పో, ఇండియా జాయ్ ఈవెంట్ల పై అధికారులకు దిశానిర్దేశం

నవంబర్ మొదటి వారంలోగా ప్రణాళికలను ఖరారు చేసుకుని పలు దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే సీఈఓలు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు

టెక్నాలజీ, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన వివిధ ప్రముఖులను అతిథులకు చాటిచెప్పే విధంగా హైదరాబాద్ నగర వ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలో పలు చోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలన్నారు

క్లైమేట్ చేంజ్, ఏఐ రంగాలకు సంబంధించిన ప్రపంచ స్థాయి ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించాలన్నారు

AVGC (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్) రంగానికి సంబంధించి ప్రత్యేకంగా చేస్తున్న ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్ ఆవరణలో డిజైన్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎం అధికారులకు సూచించారుకాకతీయ కళా తోరణం, రామప్ప ఆలయం డిజైన్లకు ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు బతుకమ్మ పండుగ గురించి అతిథులు తెలుసుకునేలా ప్రత్యకంగా డిజైన్లు, ఏర్పాట్లపై అధికారులు వివరించారు

సీఎస్ సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ డి. అనుదీప్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు తప్పవు

**భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు**
**భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి**
**క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించి రైతులకు భూమి విస్తీర్ణంపై స్పష్టత ఇవ్వాలి**
**రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోం**
**పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి**
**పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సంగారెడ్డి / హైదరాబాద్ :- రెవెన్యూ ఉద్యోగులు సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రజల ముఖ్యంగా రైతుల సమస్యలు తీరుతాయని ఈ విషయంలో ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ ఉద్యోగులను ఆదేశించినప్పటికీ పూర్తిస్థాయి ఫలితాలు కనిపించలేదని భవిష్యత్తులో మార్పురాకపోతే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖల పనితీరుపై సంగారెడ్డి కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది

మిగతా 3 లో




## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పిటిషన్లు.. ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

**తదుపరి విచారణ నవంబర్ 17కు వాయిదా**
**ఈసీ అఫిడవిట్‌పై స్పందనకు పిటిషనర్లకు రెండు వారాల గడువు**
**ఫారం-6లో మార్పులపై విచారణలో వాదనలు**
**'సర్' నిర్ణయాలు ఏకగ్రీవమని ఈసీ వివరణ**
**ఓటర్ల జాబితా నిర్వహణపై పిటిషన్లలో అభ్యంతరాలు**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పనితీరును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు భారత ఎన్నికల సంఘానికి (ఈసీ) నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌పై తమ స్పందన తెలియజేసేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. విచారణ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ దోలా సేన్ తరఫున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై ఆమె అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఫారం-6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు ఈసీ పత్రికా ప్రకటనలో పేర్కొందని ఆమె ఆరోపించారు. దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి.. పరిశీలిస్తామని తెలిపారు. మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొంది. ఫారం-6ను మూడు సర్ ఉత్తర్వుల ద్వారా మార్చారన్న ఆరోపణను కూడా తోసిపుచ్చింది. ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకత, ఓటర్ల జాబితా నిర్వహణకు ఉపయోగించే ఇఖీూఔఖ వ్యవస్థలో అధికారాల కేంద్రీకరణ, ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపులపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలను పట్టించుకోకుండా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారంటూ గతంలో వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ వివాదం మరింత చర్చనీయాంశమైంది. అయితే, 'సర్'కు సంబంధించిన తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఈసీ స్పష్టం చేసింది.



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ గౌడ్

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, క్షేత్రస్థాయి వాస్తవాలను వారు గ్రహించడం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మేధావి అని చెప్పుకునే కేసీఆర్ ఎలాంటి ఆలోచన లేకుండా అప్పులు చేశారని మహేశ్ గౌడ్ విమర్శించారు. ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా ఉంటే, దాని గురించి హరీశ్ రావు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 90,000 ఉద్యోగాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు కాంగ్రెస్‌కే ఓటు వేస్తారని... క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని... దేశంలో ఎక్కడా లేనంతగా తమ పార్టీలో సమన్వయం ఉందని మహేశ్ గౌడ్ తెలిపారు.

నవంబర్‌లో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఆ తర్వాత తమ ప్రత్యక్ష లక్ష్యం ఎన్నికలేనని స్పష్టం చేశారు.

రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని, ఆ పార్టీ పని అయిపోయిందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం ఉన్న 8 ఎంపీ సీట్లలో రెండు కూడా గెలవడం కష్టమేనని.. మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలవరని అన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 శాతం సీట్లు తమకే వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ విచారణకు ముందు రాహుల్ గాంధీ శివుడి చిహ్నంతో పోస్ట్



'ఓవైపు ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పోరు.. మరోవైపు సుప్రీంకోర్టులో కీలక విచారణ. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ చర్చనీయాంశమైంది. 'సత్యం శివం సుందరం' అనే పదాలతో పాటు శివుడికి సంబంధించిన చిహ్నాన్ని ఆయన పంచుకున్నారు. ఎస్ఐఆర్‌పై పిటిషన్ల విచారణకు ముందు ఈ పోస్ట్ రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### ఎస్ఐఆర్‌పై వివాదం ఏంటి?

ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు కొనసాగించడం, అనర్హుల పేర్లను తొలగించడం కోసం చేపట్టే ప్రక్రియే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్). ఈ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై న్యాయ సమీక్ష జరపాలని కోరుతూ వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ ఆరోపణలు ఇంకా న్యాయస్థానంలో విచారణలోనే ఉన్నాయి.

### ఎన్నికల సంఘం ఏం చెప్పింది?

**సత్యం శివం సుందరం' అనే పదాలను జోడించిన కాంగ్రెస్ అగ్రనేత**
**ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్షాల అభ్యంతరాలు**
**అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదముందని పిటిషనర్ల ఆరోపణ**
**ఎన్నికల సంఘం నిర్ణయాలపై న్యాయ సమీక్ష కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్**
**ఎస్ఐఆర్ నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకున్నామని ఎన్నికల సంఘం వాదన**

ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయాలన్నీ ఎన్నికల సంఘం ఏకగ్రీవంగానే తీసుకుందని కమిషన్ సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో తెలిపింది. మరోవైపు, ఈ నిర్ణయాలపై తమ అభ్యంతరాలను పరిశీలించాలని పిటిషనర్లు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణపై ఆసక్తి నెలకొంది.

# పనితీరులో మార్పు రాకపోతే కఠినచర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

భూ సర్వే నిర్వహణకు సంబంధించి పలువురు తహసీల్దార్లు, సర్వేయర్లతో ముఖాముఖి నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం ఎన్ని గ్రామాలను కేటాయించారు, ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది, ఏ విధంగా సర్వే నిర్వహిస్తున్నారు, రోజుకు ఎన్ని ఎకరాల భూమిని సర్వే చేస్తున్నారు, సర్వే పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతోంది తదితర అంశాలపై ఆరా తీశారు.

సర్వే సమయంలో సంబంధిత రైతుకు తన భూమి ఎంత విస్తీర్ణంలో ఉందో స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దార్లు, సర్వేయర్లకు సూచించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులకు ఎలాంటి సందేహాలు లేకుండా వివరించాలని పేర్కొన్నారు.

తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తూ, రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాదీ ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందని, రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు.

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారమయ్యే వరకు విడతలవారీగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై నిర్మాణ వ్యయ భారాన్ని తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ.230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రిగారు ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు వేగవంతంగా, పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమీక్షకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో నెలకొన్న భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు మంత్రి పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు అందించిన సలహాలు, సూచనలను స్వీకరించారు.

ఈ సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, సురేశ్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి ,సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, హైమావతి, ప్రతిమా సింగ్‌లతో పాటు అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది: కేటీఆర్

**ప్రభుత్వమే కృత్రిమ కరవు సృష్టిస్తోందని కేటీఆర్ ఆరోపణ**

**గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని విమర్శ**

**మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్య**

హైదరాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గోదావరిలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఎత్తిపోయకుండా ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రంలో కరవు పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులను వరి వేయవద్దని చెప్పడాన్ని తప్పుబట్టారు. "రాష్ట్రం ప్రస్తుతం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది" అని కేటీఆర్ మండిపడ్డారు. రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, రాష్ట్రంలో కరవు ఉంటే ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులకు టెండర్లు పిలుస్తోందని ఎద్దేవా చేశారు. మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలు ఓపిక పట్టాలని కోరారు. అయితే కేటీఆర్ ఆరోపణలను కాంగ్రెస్ నేతలు ఖండించారు. కేటీఆర్ వి దొంగ కన్నీళ్లని, గోదావరి జలాలను వృథా చేయడం లేదని, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద నీటిమట్టం తక్కువగా ఉన్నందున పంపులను నడపడం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు.

# రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడే మహోన్నత సేవ: సీపీ గౌష్ ఆలం




కరీంనగర్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు మంగళవారం కరీంనగర్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, మానవతా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడే మహోన్నత సేవ అని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

రక్తదానానికి కులం, మతం, ప్రాంతం, లింగభేదాలతో సంబంధం లేదని, ఇది మానవత్వానికి, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని సీపీ పేర్కొన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందించడం ఎంతో కీలకమని తెలిపారు. రక్తదానం చేసే ముందు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం వైద్యుల సూచనల మేరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది సేవలను స్మరించుకుంటామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 47 మంది పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారని, వారి త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలను గౌరవించడం, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ఈ రక్తదాన కార్యక్రమనీలో ఏసీపీ లు శ్రీనివాస్, శ్రీనివాస్ జి, వెంకటస్వామి, విజయకుమార్, స్వామి పాల్గొన్నారు. అంతేకాకుండా శిబిరానికి సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, ఆర్ఎంఓ, వైద్య బృందానికి, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారందరికీ పోలీస్ శాఖ తరఫున సీపీ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలి

**38 ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియను వేగవంతం చేయాలి**

**డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్లు అందించేలా కార్యాచరణ సిద్ధం చేయాలి**

**గురుకుల పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**బీసీ సంక్షేమ శాఖ సమీక్షలో మంత్రి పొన్నంఅధికారులకు ఆదేశాలు జారీ !!!**



హైదరాబాద్ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించి, శాఖ పరిధిలో అమలవుతున్న పథకాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఆత్మగౌరవ భవనాలు, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షించారు.

మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం ద్వారా అర్హులైన విద్యార్థులకు ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా లబ్ధి చేకూర్చాలని ఆదేశించాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు 38 ఆత్మగౌరవ భవనాలకు సంబంధించిన జీవోల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటా కుట్టు మిషన్ల పథకానికి సుమారు 4.80 లక్షల దరఖాస్తులు వచ్చాయి. నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మొత్తం 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాం. డిసెంబర్ 9న కుట్టు మిషన్లు అందించేలా టెండర్ ప్రక్రియతో పాటు ఇతర ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను.

రాష్ట్రంలోని 327 మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో కేవలం 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన పాఠశాలలకు సొంత భవనాలు కల్పించేలా స్థల సేకరణ, నిర్మాణ అనుమతులు, నిధుల మంజూరుపై చర్యలు తీసుకోవాలని సూచించాను. జిల్లా కలెక్టర్లు నెలకు ఒక గురుకుల పాఠశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి నివేదికలు అందించాలని ఆదేశించారు.

బీసీ స్టడీ సర్కిళ్లలో కమిటీ నివేదిక ఆధారంగా సంస్కరణలు చేపట్టి, నిరుద్యోగులకు ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలి. బీసీ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించాను.

బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణ, రజకులకు ఆధునిక ధోబీఘాట్లు, కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ, నీరా కేఫ్‌లు, నందనవనాల అభివృద్ధిపై సమీక్షించాను. ఆయా పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు ను.బీసీ వర్గాలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచడం, గురుకుల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, కమిషనర్ బాలమాయాదేవి, గురుకులాల కార్యదర్శి సైదులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో చచ్చిపోతేనే పనులు అవుతాయా?

**సివిల్ సప్లైస్ కార్పొరేషన్ను రూ. లక్ష కోట్ల అప్పుల్లో ముంచారు.. రూ. 600 కోట్ల బియ్యాన్ని పందికొక్కుల పాలు చేశారు: మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్లోని బింగి ఎల్లయ్య గార్డెన్స్‌లో ఈరోజు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త రేషన్ డీలర్ల సమావేశానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి తరలివచ్చిన రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, ధరావత్ మోహన్ నాయక్, అజీజ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజును నేను గత 25 ఏళ్లుగా చూస్తున్నాను. ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి సునీతా లక్ష్మారెడ్డి గారిని, పద్మా దేవేందర్ రెడ్డి గారిని, ఇప్పుడు గూడెం మహిపాల్ రెడ్డి ని గౌరవ అధ్యక్షులుగా పెట్టుకుని డీలర్ల సమస్యల పరిష్కారం కోసం ఎవరిని ఎలా ఒప్పించాలో తెలిసిన నేర్పరి. అయితే ఈరోజు వేదిక మీద నాయికోటి రాజు మాట్లాడుతూ.. డీలర్ల సమస్యలు పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా, ప్రాణత్యాగానికైనా సిద్ధం అనడం నన్ను కదిలించిందని అన్నారు.నిన్ననే జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే, డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు అనిరుధ్ రెడ్డి కూడా ఒక మాట అన్నారు.. మంత్రుల నియోజకవర్గాలకే నిధులు పోతున్నాయి, జడ్చర్లలో రోడ్లు పగుళ్లు పడ్డా రూ. 30-40 కోట్ల బిల్లులు రావడం లేదు, ఒక కాంట్రాక్టర్ చనిపోతేనే రూ. 5 కోట్ల బిల్లు పడింది, నేను చచ్చిపోతేనే మా నియోజకవర్గ బిల్లులు వస్తాయంటే ప్రాణత్యాగానికి సిద్ధం అని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా మారిందంటే.. చచ్చిపోతేనే పనులు అవుతాయా? చచ్చిపోతేనే బిల్లులు వస్తాయా? అధికార పార్టీ ఎమ్మెల్యేనే చచ్చిపోవడానికి సిద్ధమనే దుస్థితి వచ్చింది. కానీ ఎవరూ చచ్చిపోవద్దు, అందరూ బాగుండాలి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.. అందరం కలిసి గట్టిగా కొట్లాడి బిల్లులు, డీలర్ల కమిషన్ సాధించుకుందాం.కానీ మూడేళ్లు గడిచినా డీలర్ల వైపు కన్నెత్తి చూసే నాథుడే లేడు. కనీసం సివిల్ సప్లైస్ కమిషనర్ గానీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని అధ్యక్షుడు రాజు బాధపడుతున్నారు. రేవంత్ రెడ్డి తమది ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటారు. ప్రజలను ఎప్పుడైనా కలిసేదే ప్రజా ప్రభుత్వం కదా! మరి 17,200 మంది రేషన్ డీలర్లు ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడికే మూడేళ్లలో అపాయింట్మెంట్ దొరకకపోతే ఇదెక్కడి ప్రజాపాలనఅని ప్రశ్నించారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీ

సూర్యాపేట పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పి నరసింహ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. పట్టణ పౌరులు, యువత పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం చౌరస్తా నుండి పిఎస్ఆర్ సెంటర్, కోర్టు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వరకు పోలీసు అమరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అధికారులతో కలిసి జిల్లా ఖమ్మం చౌరస్తా వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించారు, పిఎస్అర్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వరకు జరిగినది. ఎస్వీ కళాశాల వద్ద పౌరులతో కలిసి జై జావాన్ , జై కిసాన్, జై పోలీస్ అంటూ, పోలీసు అమరవీరుల ఆశయాలను సాధిస్తాం అని పౌరులతో కలిసి నినాదాలు చేశారు. అమరుల స్మారకార్థం ఘనంగా నివాళి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్పి నరసింహ గారు మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. ప్రతి పౌరుడు పోలీసు సమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, పోలీసు త్యాగాలకు గుర్తుగా ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు, పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అర్మడ్ డిఎస్పీ నరసింహ చారి, సిఐ లు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు నారాయణ రాజు, ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐ సురేష్, ౹ాఎ లు సందీప్, సాయిరాం, మహేష్, రహీముద్దిన్, కనకరత్నం, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల పోషణలో నిర్లక్ష్యం వద్దు

### అంగన్‌వాడీ కేంద్రంలో ఆహార నాణ్యత, పరిశుభ్రత పరిశీలన

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఆనంద్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం అక్టోబర్ 27:** చిన్నారుల ఆరోగ్యం, గర్భిణుల పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేడ్చల్‌--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య, పోషకాహార సేవలు అర్హులకు సక్రమంగా అందేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు.



తుర్కపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన చిన్నారులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు, కేంద్రంలోని పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లలకు అందించే కూరగాయలు, పప్పులు, గుడ్ల నిల్వలను తనిఖీ చేసి, ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

గర్భిణులకు అందుతున్న పోషకాహారం, వైద్య సేవలపై వివరాలు సేకరించారు. గర్భిణుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన పోషకాహారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాలను నివారించడం, తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయం కీలకమని పేర్కొన్నారు.

ఆహార సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డాక్టర్ కె. ఆనంద్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి చిన్నారికి, ప్రతి గర్భిణికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# 24% హెచ్‌ఆర్‌ఏ మంజూరు చేయాలి

### ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డా. కే రామారావు

జీహెచ్‌ఎంసీ పరిధి నుండి 8 కిమీ పరిధి లోపల కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 24% హెచ్‌ఆర్‌ఏ మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను కోరిన రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డా. కే రామారావు



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC)నుండి 8 కిమీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు 24% ఇంటి అద్దె భత్యం (HRA) మంజూరు చేసే అంశాన్ని పరిశీలించి, ఆర్థిక శాఖ అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్‌ను ఉద్యోగ సంఘం విజ్ఞప్తి చేసింది.

గతంలో జీహెచ్‌ఎంసీ నుండి 8 కిమీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు 24% హెచ్‌ఆర్‌ఏ వర్తింపజేసేందుకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అనుమతి ఇచ్చినట్లు సంబంధిత ఉత్తర్వుల్లో పేర్కొనబడింది.

అయితే, ప్రభుత్వం జారీ చేసిన తదుపరి ఆదేశాల ప్రకారం, ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వులు లేకుండా ఇంటి అద్దె భత్యం (HRA), నగర పరిహార భత్యం (CCA) లేదా ఇతర భత్యాల పెంపు, సవరణలకు అనుమతించరాదని ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ మరియు పే అండ్ అకౌంట్స్ అధికారులకు సూచనలు జారీ చేయబడ్డాయి.

ఈ నేపథ్యంలో, జీహెచ్‌ఎంసీ నుండి 8 కిమీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు 24% హెచ్‌ఆర్‌ఏ మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక అనుమతి పొందేందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకునేలా సహకరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ కే రామారావు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనేష్ కుమార్ నోరి, నూతనకంటి వెంకట్, శాంతి శ్రీ,రేవతి, నర్సిరెడ్డి, రాకేష్, శ్రీనివాస్, , సైదమ్మ, అనిత, నాగేశ్వరావు, మహేష్, బాలేశ్వరి, సూర్య జ్యోత్స్న, రాణి, ప్రమీల, రంగయ్య, గోపాల్ నాయక్, శ్రీధర్ రెడ్డి, శేఖర్, వాణి, గౌస్, తేజ, రాములు, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ధంసలాపురం చెరువులో గుర్రపుడెక్క తొలగింపునకు ప్రత్యేక యంత్రంతో చర్యలు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### చెరువు శుభ్రపరిచే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 27:**స్థానిక ధంసలాపురం చెరువులో విస్తరించిన గుర్రపుడెక్క మొక్కలను ప్రత్యేక యంత్రం ద్వారా తొలగింపును జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ చెరువులో నీటి ఉపరితలంపై పెద్దఎత్తున విస్తరించిన గుర్రపుడెక్క, ఇతర జలకలుపు మొక్కలను తొలగించేందుకు అక్వాటిక్ వీడ్ హార్వెస్టర్ అనే ప్రత్యేక యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ



యంత్రం ద్వారా గుర్రపుడెక్క తొలగింపు ప్రక్రియ వేగవంతంగా సాగడంతో పాటు, మానవ శ్రమ కూడా తగ్గుతుందని తెలిపారు. చెరువుల్లో గుర్రపుడెక్క అధికంగా విస్తరించడం వల్ల నీటి ఉపరితలంపై సూర్యరశ్మి ప్రసరణ తగ్గుతుందని, నీటిలో ఆక్సిజన్ స్థాయులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువుల్లో గుర్రపుడెక్కను తొలగించడం ద్వారా నీటి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, జలవనరులను పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, గుర్రపుడెక్క తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఏ. మల్లేశం, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, మున్సిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకటిక అభివృద్ధిప్రభుత్వం 500 కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఆరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్

హైద్రాబాద్ అక్టోబర్ 27;తెలంగాణ ఆరెకటిక అభివృద్ధి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీరాష్ట్ర వ్యవస్థాపకఆరెకటిక అభివృద్ధి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీరాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూంపల్లి అశోక్ దాదా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది ఈ సమావేశానికి అతిథిగా పాండురంగ చారి ఆల్ ఇండియా వర్కర్స్ పార్టీ అధ్యక్షులు






హాజరైనారు, ఉపాధ్యక్షులు నాగ శేషు పాలెం రమేష్ సభా అధ్యక్షత వహించారు, జె శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ, కే ఎన్ శ్రీనివాస్, కె వెంకటేష్ ఉపాధ్యక్షులు, డి ధర్మేందర్, నరేష్ జి, జి రాజేష్, కే జాంగిర్, మొదలగు వారు హాజరైనారు. ఈ సందర్భంగా ఈ క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రభుత్వం 500 కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ వెంటనే ఇవ్వాలి జీవో తేవాలి..

వైన్స్ టెండర్లలో 30% రిజర్వేషన్ కల్పిస్తూ జీ ఓ తేవాలి..

బీసీ డి నుండి బిసిఏ హోదా కల్పిస్తూ జీవో తేవాలి..

మా మటన్ షాపులలో కరెంటు ఉచితంగా ఇవ్వాలి. మేకల మండిలను ఆధునికరించి మా ఆరె కటికలకు ఇవ్వాలి. ఆరెకటికలకు ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్లలో పూర్తి హక్కు కల్పించాలి.

యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ 50 లక్షల రూపాయలు ప్రభుత్వం కల్పిస్తూ జీవో తేవాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో నూతనంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా కేడి దినేష్ గారిని ఎన్నుకోవడం జరిగింది, మరియు కె నందీశ్వర్ గారిని గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలిగా కామలేకర్ వనజాబాయిని, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా మోతికర్ శోభాయని, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎస్ సరస్వతి బాయ్ ని ఎన్నుకోవడం జరిగింది,

# యువవైద్యులు నైతిక విలువలు , సేవా భావంతో వ్యవహరించాలి ఎంపి రఘునందన రావు

హైదరాబాద్ రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు ప్రేమ, ఆప్యాయత, ఓదార్పునిచ్చే స్పర్శ లభించినప్పుడు వారి ఆరోగ్యం కుదుటపడుతుందని ఎంపీ రఘునందన్ రావు వైద్యులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో దర్శకులు హరీష్ శంకర్ పాల్గొన్నారు . వైద్యులు దేవుడితో సమానమని... అలాంటి వైద్య వృత్తిలో ఉన్న యువవైద్యులు నైతిక విలువలు , సేవా భావంతో వ్యవహరించడం ఎంతో ముఖ్యమన్నారు. వైద్యులు ,ఆసుపత్రులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరంగా మారుతున్న ఈ రోజుల్లో.. వైద్యులంతా కలిసి తెలంగాణ డాక్టర్స్ ఫోరంను ఏర్పాటు చేసుకున్నట్లు టీడీఎఫ్ ప్రెసిడెంట్ కిరణ్ తెలిపారు .అనంతరం నూతనంగా ఏర్పాడిన తెలంగాణ డాక్టర్స్ ఫెడరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు .

# వరి విత్తనాల విక్రయానికి 'సెల్ఫ్ డిక్లరేషన్' తప్పనిసరి అంటూ ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు

## వ్యవసాయ శాఖ స్పష్టీకరణ

హైదరాబాద్,"వరి సాగు.. బాధ్యత నాదే!" శీర్షికతో 27-10-2026న సాక్షి దినపత్రిక (తెలంగాణ మెయిన్, 3, 7 పేజీలు)లో ప్రచురితమైన వార్త వాస్తవాలకు విరుద్ధంగా, రైతులను అయోమయానికి గురిచేసేలా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ తెలియజేస్తుంది.

రైతుల నుంచి 'స్వయం అంగీకార పత్రం' (సెల్ఫ్ డిక్లరేషన్) తీసుకున్న తర్వాతే వరి విత్తనాలు విక్రయించాలని విత్తన డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వార్తలో పేర్కొనడం పూర్తిగా అవాస్తవమని, ఇలాంటి ఉత్తర్వులు గానీ, సూచనలు గానీ శాఖ జారీ చేయలేదని తెలిపింది.

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో, యాసంగిలో నీటి లభ్యత, భూగర్భ జలమట్టాలు, విద్యుత్ డిమాండ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు తక్కువ నీటితో, స్వల్ప కాల పరిమితి గల, పండే ప్రత్యామ్నాయ పంటలను పండించాలని రైతులను కోరుతుంది.

రైతులకుఅవసరమైన అన్ని రకాల పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయ పంటల విత్తనాలను సరిపడా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను వ్యవసాయ శాఖ ఆదేశించింది.

విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శాఖ తెలిపింది. ఎవరైనా డీలర్లు సెల్ఫ్ డిక్లరేషన్ కోసం ఒత్తిడి చేసినా, నాణ్యత లేని విత్తనాలు విక్రయించినా సంబంధిత మండల/జిల్లా వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించింది. అటువంటి డీలర్లపై విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

రైతులు అధికారికంగా వెలువడే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, తప్పుదోవ పట్టించే వార్తలను నమ్మవద్దని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

# చేనేత కారులకు సర్టిఫికెట్లను అందించిన పద్మశ్రీ పద్మజారెడ్డి

హైదరాబాద్ చేనేత కారుల ఉత్పత్తులను ధరించి వారిని ప్రోత్సహించాలని పద్మశ్రీ పద్మజారెడ్డి అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన (షీ-స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో) వస్త్ర ప్రదర్శన ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొని చేనేత కళాకారులకు సత్కరించి సర్టిఫికెట్లను అందజేశారు. ఇలాంటి ప్రభుత్వ ప్రదర్శనలతో చేనేతకారులకు మరింత గుర్తింపు వస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత ఉత్పత్తులను సుమారు 76 స్టాళ్లలో ప్రదర్శించారు. చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించాలనే సదుద్దేశంతో ఈ చేనేత మేళాను ఏర్పాటుచేశామని నిర్వాహకులు తెలిపారు.

## బాలల భద్రతపై విద్యార్థులకు అవగాహన

## పోక్సో చట్టంపై జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబరు 27: బాలలపై లైంగిక నేరాల నివారణ, వారి హక్కుల పరిరక్షణ, సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం--2012 (పోక్సో)పై జిల్లాలోని ఐదు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి. బాల భాస్కర్ రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మొత్తం 1,650 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై సూచనలులి

బోడుప్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఇంటర్నెట్ ఉపయోగకరంగా, వినోదాత్మకంగా ఉన్నప్పటికీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునే విషయంలో పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి, చెడు స్పర్శపై అవగాహన అవసరంలి

కాప్రా జెడ్పీహెచ్ఎస్‌లో రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. అమరావతి పోక్సో చట్టంలోని నిబంధనలు, నేరాలకు విధించే శిక్షల గురించి వివరించారు. విద్యార్థులకు ఎదురయ్యే మంచి, చెడు అనుభవాలను గుర్తించాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే నమ్మకమైన పెద్దలకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలకు అనుకూలమైన న్యాయ సహాయంలి

నేరేడ్మెట్ జెడ్పీహెచ్ఎస్‌లో అత్యాచారం, పోక్సో కేసుల విచారణకు సంబంధించిన ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి చిట్టిబొమ్మ ఆశాలత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి చిన్నారికి గౌరవప్రదంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో, పిల్లలకు అనుకూలమైన న్యాయ సహాయం అందేలా చూడాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో భద్రతా చర్యలపై చర్చలి

పీర్జాదిగూడలోని గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.ఎస్.ఎల్. ప్రియాంక పోక్సో కమిటీ సభ్యులతో సమావేశమై బాలల భద్రత, పాఠశాలల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పిల్లలను ఎవరైనా అసురక్షిత పరిస్థితులకు గురిచేసినా, అనుచితంగా తాకినా వెంటనే నమ్మకమైన ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల రక్షణ అందరి బాధ్యతలి

నాగారం జెడ్పీహెచ్ఎస్‌లో మొదటి తరగతి న్యాయాధికారి లాడే రాజు బాలల భద్రత, వారి హక్కులు, రక్షణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ ఐదు కార్యక్రమాల్లో న్యాయమూర్తులతో పాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిళ్లు, కోర్టు సిబ్బంది, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాలలపై లైంగిక నేరాలను అరికట్టడం, బాధితులకు న్యాయ సహాయం అందించడం, పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా పెద్దలకు తెలియజేసేలా చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తెలిపింది.

## ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో సంధ్య ప్రతిభ అధిక మార్కులతో

## ఉత్తీర్ణత సాధించిన సీనియర్ జర్నలిస్టు కుమార్తె



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజబలం ) వికారాబాద్ జిల్లా:మర్పల్లి, మండలం పట్లూరు గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా సీనియర్ జర్నలిస్టు నర్సిములు కుమార్తె సంధ్య ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి తన ప్రతిభను చాటుకుంది. గత సంవత్సరం ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన సంధ్య, ప్రథమ సంవత్సరంలోనే మంచి మార్కులు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్న సంధ్య తండ్రి,నర్సిములు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన పత్రిక ద్వారా ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు ప్రచురించడం ద్వారా సమాజ సేవలో తనదైన పాత్ర పోషిస్తున్నారు.ఒకవైపు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టుగా తండ్రి నిరంతరం శ్రమిస్తుండగా, మరోవైపు ఆయన కుమార్తె సంధ్య వైద్య విద్యలో రాణిస్తూ కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా నిలుస్తోంది. తండ్రి ప్రజాసేవా మార్గంలో ముందుకు సాగుతుండగా, కుమార్తె భవిష్యత్తులో వైద్యురాలిగా ప్రజలకు సేవలందించే దిశగా అడుగులు వేస్తుండటం అభినందనీయం.గ్రామీణ ప్రాంతానికి చెందిన సంధ్య ఎంబీబీఎస్‌లో సీటు సాధించి, ప్రస్తుతం వైద్య విద్యను అభ్యసిస్తోంది. ప్రథమ సంవత్సరంలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించడం ఆమె కృషికి, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సంధ్య విజయం చాటిచెబుతోంది.నిరుపేద కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు విద్యే ఉన్నత భవిష్యత్తుకు మార్గమని, పట్టుదలతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని సంధ్య విద్యా ప్రస్థానం స్ఫూర్తినిస్తోంది. వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి, భవిష్యత్తులో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే మంచి వైద్యురాలిగా ఎదగాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## అస్సాంలో కాల్పుల కలకలం..

## ఐదు గురు దుర్మరణం

గౌహతిలోని బోరా సర్వీస్ ప్రాంతంలో ఉన్న హోటల్ 'బిలాస్ ఇన్' సమీపంలో కాల్పుల ఘటన చోటు చేసుకుంది. సోమవారం రాత్రి ఒక దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ఐదుగురు మృతి చెందారు. మృతులు హోటల్ యజమాని హెలేనా భారాలి, కుమారుడు దేబార్షి కష్యప్, అతని భార్య, హెలేనా సోదరుడు, డ్రైవర్ నారాయణ్ దాస్‌లుగా గుర్తించారు. హోటల్ బిలాస్ ఇన్ లీజుకి సంబంధించిన విషయంలో చెలరేగిన వివాదమే ఈ కాల్పులకు కారణమని పోలీసులు నిర్ధారించారు. హోటల్ యజమాని వర్గానికి, లీజుకి తీసుకున్న వ్యక్తికి మధ్య గొడవ జరిగిందని సమాచారం. ఈ ఘటనకు పాల్పడిన ఘనకాంత గొగోయ్ అనే నిందితుడ్నిపోలీసులు గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు.

## జవహర్ నగర్ లో డంప్ యార్డు తొలగించే వరకు పోరాటం ఆగదు

### పాదయాత్రను ప్రారంభించిన మల్కాజిగిరి ఎంపీ, ఈటల రాజేందర్

హైద్రాబాద్ అక్టోబర్ 27:జవహర్ నగర్ లో డంప్ యార్డు తొలగించే వరకు పోరాడదాం-మూడువేల కోట్లు పెడితే సమస్య పరిష్కారం అవుతుంది.

రేవంత్ రెడ్డి సమయం కేటాయించి పరిష్కారం కనుక్కోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.జవహర్ నగర్ లో డంప్ యార్డు తొలగించాలని ఫిమందు చేస్తూ మంగళవారం పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





గత 12 ఏళ్లుగా జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జెఏసి ఏర్పాటు చేసుకుని పోరాటం చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా, నిబంధనలు పాటించాలని సుప్రీంకోర్టు లక్ష రూపాయల ఫైన్ కూడా వేసింది.

నాకంటే ముందు ఇక్కడ రేవంత్ రెడ్డి ఎంపీగా పనిచేశారు. కొట్లాడే బిడ్డకు ఓటు వేయాలని ప్రశ్నించే గొంతుకు ఓటు వేయాలని చెప్పి ఇక్కడి ప్రజలు గెలిపించారు.

ఎంపీ గా రేవంత్ రెడ్డి ఎన్జీటీలో, సుప్రీంకోర్టులో కేసు కూడా వేశారు.

ప్రశ్నించే గొంతు ముఖ్యమంత్రి అయ్యాడు కాబట్టి సమస్య పరిష్కారం అవుతుందని భావించాను.. కానీ రెండేళ్లయిన ఎలాంటి స్పందన లేదు.

జవహర్ నగర్ కమిటీ గురించి భారతీయ జనతా పార్టీ ఎంపీగా ఉండి కూడా జవహర్ నగర్ డంప్ యార్డు గురించి పార్లమెంటులో ప్రశ్నించాను.

కేంద్ర మంత్రి శ్రీ మనోహర్ లాల్ కట్టర్ గారిని కలిసి పరిష్కారం చూపించాలని కోరాను.

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశ అభివృద్ధి ఉందని నమ్మే ప్రధానమంత్రి కాబట్టి..

సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే మోదీ గారు సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నారు.

రాష్ట్రం, కేంద్రం కలిసి మెలిసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంకల్పం చేస్తున్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఫ్లై ఓవర్లు డబ్బులు ఇచ్చింది నరేంద్ర మోదీ గారు.

ఆ నమ్మకంతో ముఖ్యమంత్రి గారికి ఈ వేదిక మీద నుంచి అడుగుతున్నాను. ప్రధాని ప్రజల సేవకులుగా పనిచేస్తారు. సంకుచిత స్వభావం లేదు.. కాబట్టి 2, 3 వేల కోట్ల రూపాయలు పెడితే జవహర్ నగర్, బాలాజీ నగర్ ప్రజల బ్రతుకులు మారుతాయి. కోట్ల టన్నుల చెత్త పోయే అవకాశం ఉంది కాబట్టి.. దానికి డిపిఆర్ తయారుచేసి ఇవ్వాలని కోరుతున్నాను.

ఇప్పుడున్న టెక్నాలజీతో ఒక్క కేజీ కూడా వ్యర్థం లేకుండా చేయవచ్చు.

ప్లాస్టిక్ తో డాంబర్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది ఉపయోగించుకోండి.

తడి చెత్త నుంచి పంట పొలాలకు అవసరమైన ఆర్గానిక్ మ్యానూర్ తయారు చేయవచ్చు.

పొడి చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేయవచ్చు.

ఒక్క కిలో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ ను తిరిగి వినియోగించే టెక్నాలజీ ఉంది కాబట్టి 3000 కోట్ల రూపాయల ఖర్చుపెట్టి జవహర్ నగర్ డంప్ ను జీరో చేయించండి.

చెరువును నమ్ముకుని బ్రతుకుతున్న మత్స్యకారుల బ్రతుకులు రోడ్డున పడ్డాయి. ఆ నీళ్లు తాగిన గొర్రెలు, మేకలు చచ్చిపోయాయి.

పశువులకు అబార్షన్లలవుతున్నాయి. మనుషులకు అబార్షన్లు అవుతున్నాయి.

ఈరోజే ఈ గ్రామంలో సుశీల అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో చనిపోయారు. మొన్నే 25 ఏళ్ల యువకుడు క్యాన్సర్ తో చనిపోయారు.

ఎదులాబాద్ లోనే పదుల సంఖ్యలో క్యాన్సర్ లతో చనిపోయారు.

వందల మందికి క్రానిక్ రెస్పిరేటరీ డిసీస్ వచ్చాయి.

ఈ నీళ్లతో స్నానం చేస్తే చర్మ వ్యాధులు వస్తున్నాయి.

నీళ్లు, పంట, పాడి, మత్స్య సంపద ఏదీ లేకుండా పోయింది.

ఒకప్పుడు పచ్చని పొలాలతో ఉన్న ఎదులాబాద్ మృత్యుకుహరంగా.. మరణ మృదంగం మోగిస్తోంది.

రేవంత్ రెడ్డి మీకు తీరిక లేనట్టుంది జర ఈ ప్రజల బాధలను గురించి పట్టించుకోండి.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 4 రోజులపాటు ఈ పాదయాత్ర చేస్తున్నాం.

చివరి రోజు బాలాజీ నగర్ లో పెద్ద సభ పెడుతున్నాము.

మీ అందరి మద్దతు ఉంటే ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుక్కొనవచ్చు.

14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో మడమ తిప్పకుండా కొట్లాడాము అదే స్ఫూర్తితో మీ ముందుకు వచ్చాము.

సమస్యలు సంపూర్ణంగా అర్థం అయ్యాయి వాటి పరిష్కారం కోసం మేము ఈ పాదయాత్ర చేస్తున్నాం కాబట్టి బాధితులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తిహ్ చేస్తున్నాము.

మనకు అండగా ఉండటానికి ఎమల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు.ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజలకు అండగా ఉంటానన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన జమ్మికుంట యువత

### పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో యువత స్వచ్ఛంద రక్తదానం

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం



ప్రతినిధి అక్టోబర్ 27 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ క్లబ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జమ్మికుంట యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.హుజూరాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ పిలుపు మేరకు పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జమ్మికుంటకు చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రణయ్, శ్రీకాంత్, కుమార్, విజయ్, హరీష్, మహేష్, తరుణ్, వినీత్, రాజకుమార్, కిరణ్, విక్రమ్, శ్రీనాథ్, ప్రమోద్, రాజ్ కుమార్, సురేష్, వీరస్వామి, ప్రదీప్ తదితర యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, మనం ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకొని, అవసరమైన వారికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సమాజ సేవలో యువత ఎల్లప్పుడూ ముందుండాలనే లక్ష్యంతో పాతకాల ప్రవీణ్ ఆధ్వర్యంలో యువకులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణతో జలసిరికి కొత్త ఊపిరి

.(హెచ్. ప్రతాప్)

హైదరాబాద్ నగరానికి చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాదు. అవి నగర పర్యావరణ సమతుల్యతకు, భూగర్భ జలాల పరిరక్షణకు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఆధారాలు. శతాబ్దాల చరిత్ర కలిగిన హైదరాబాద్ చెరువులను పునరుద్ధరించేందుకు తెలంగాణ ప్రభుత్వం, ఫ్రాన్స్‌కు చెందిన బోర్డో మెట్రోపోల్ మధ్య అవగాహన ఒప్పందం కుదరడం స్వాగతించదగిన పరిణామం. అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్థానిక అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేందుకు ఈ సహకారం మంచి అవకాశాన్ని కల్పిస్తుంది.

అక్టోబర్ 26న హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో చెరువుల పునరుద్ధరణ, జలవనరుల సంరక్షణ, వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయంపై ప్రధానంగా చర్చించారు. చెరువుల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలను అనుసరించడం ద్వారా నగర జలవ్యవస్థను మరింత పటిష్ఠం చేయవచ్చు. అయితే ఒప్పందం పరిధిలో చేపట్టే నిర్దిష్ట ప్రాజెక్టులు, నిధులు, అమలు గడువుల వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

చెరువుల పునరుద్ధరణ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వర్షపు నీటిని సమర్థంగా నిల్వచేయడం ద్వారా భూగర్భ జలాల పునర్భరణకు అవకాశం పెరుగుతుంది. పరిసర ప్రాంతాల్లో బోరుబావులపై ఒత్తిడి తగ్గుతుంది. అధిక వర్షపాతం నమోదైనప్పుడు చెరువులు అదనపు నీటిని నిల్వచేసి, వరద తీవ్రతను తగ్గించడంలో తోడ్పడతాయి. నీటి నిల్వలు, పచ్చదనం పెరగడం వల్ల స్థానిక ఉష్ణోగ్రతల నియంత్రణకు కూడా ఉపయోగపడుతుంది.

చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా నిరోధించడం, శుద్ధిచేసిన నీటిని మాత్రమే విడుదల చేయడం అత్యంత అవసరం. పూడిక తొలగింపు, నీటి ప్రవాహ మార్గాల పునరుద్ధరణ, చెరువుల పరీవాహక ప్రాంతాల సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి. నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించేందుకు ఆధునిక సెన్సర్లు, ఉపగ్రహ చిత్రాలు, డిజిటల్ పర్యవేక్షణ వ్యవస్థలను వినియోగించవచ్చు.

పునరుద్ధరించిన చెరువులు పక్షులు, చేపలు, ఇతర జలచరాలకు సురక్షిత ఆవాసాలుగా మారతాయి. తీరప్రాంతాల్లో స్థానిక వృక్షాలను పెంచడం జీవవైవిధ్యాన్ని బలోపేతం చేస్తుంది. తగిన ప్రదేశాల్లో నడక మార్గాలు, విశ్రాంతి ప్రదేశాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుంది. అయితే సుందరీకరణ కంటే చెరువుల సహజ స్వరూపాన్ని కాపాడటానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకం. చెరువుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి స్థానిక నివాసితులు, పర్యావరణ నిపుణులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రతి చెరువుకు ప్రత్యేక పునరుద్ధరణ ప్రణాళిక రూపొందించి, నీటి నిల్వ సామర్థ్యం, నాణ్యత, భూగర్భ జలాల స్థాయిలో మార్పులను క్రమం తప్పకుండా అంచనా వేయాలి.

అంతర్జాతీయ సహకారం ద్వారా లభించే పరిజ్ఞానం ఆచరణలోకి వచ్చినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. చెరువులను కాపాడటం అంటే హైదరాబాద్ జలభద్రతను, పర్యావరణాన్ని, భావితరాల భవిష్యత్తును కాపాడటమే. ఈ సంకల్పంతో నగర చెరువులను తిరిగి జలకళతో కళకళలాడేలా తీర్చిదిద్దాలి.

## మన ఓటు - మన గొంతుక పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్ అక్టోబర్ 27; తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో "మన ఓటు - మన గొంతుక" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఫౌండర్ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ –అర్హత కలిగిన ప్రతీ తెలంగాణ ఉద్యమకారుడు రాబోయే గ్రాడ్యుయేట్ మీజ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.డిగ్రీ అర్హత కలిగిన ప్రతి విద్యావంతుడు, వైద్యులు, ఇంజనీర్లు, లాయర్లు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులకు MLC ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గొంతుక శాసన మండలిలో వినిపించాలంటే ఉద్యమకారులు ఐక్యంగా ఉండి ఉద్యమకారుడినే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

నేడు అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తూ, కార్పొరేట్ వర్గాలకు, ధనవంతులకు, ఉద్యమంలో లేని వాళ్ళకు ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ MLC ఎన్నికల్లో ఉద్యమకారులకు మద్దతుగా ఉండాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ ఓటర్లకు పిలుపునిచ్చారు.ఓటును అమ్ముకోవద్దని, ధనస్వామ్యంగా మారిన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని అన్నారు. విద్యావంతులు కూడా ఓటును అమ్ముకోవడం దురదృష్టకరమని అన్నారు. సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ కోసం ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు పని చేయాలని కోరుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో నాయకురాలు. దయానంద్ .జగన్ యాదవ్. జోగు అంజయ్య. భూపాల్ . శ్యామల. మంజూష. కొండా స్వామి.శివకుమార్ నేత. చంద్ర శేఖర్. భాను ప్రకాశ్. సెబాస్టియన్. ముజఫర్.తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆద్వర్యం లో28 ననషా ముక్త భారత్ అభియాన్" ర్యాలీ



వికారాబాద్ : అక్టోబర్ 28 వ తారీకు బుధవారం ఉదయం 9.30గంటలకు విశ్వ భారతి డిగ్రీ కళాశాల నుండి "నషా ముక్త భారత్ అభియాన్" ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఆదేశాల మేరకు నిర్వహించటం జరుగుతున్నది మరియు కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాలు రామయ్య గూడ వికారాబాద్ యందు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించటం జరుగుతున్నది అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప శుక్ల గారు ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుండి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మరియు సందేశాన్ని ఇస్తున్నందుల వల్ల పుర ప్రముఖులు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి కోరారు

## దేశానికి ఉపన్యాసాలు ఇచ్చే ముందు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చదవాలి

### మాజీ పార్లమెంట్ సభ్యులు । బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డా.బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్ అక్టోబర్ 27; రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని ప్రజల ముందు ప్రదర్శించడం వల్ల రాజ్యాంగంపై అవగాహన ఉన్నట్లు కాదని, దాని నిబంధనలను అర్థం చేసుకుని గౌరవించినప్పుడే రాజ్యాంగ పరిరక్షకులుగా గుర్తింపు లభిస్తుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ అన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC)ను తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ కోరడం ఆయనకు రాజ్యాంగ ప్రక్రియపై ఉన్న అవగాహనను ప్రశ్నించేలా ఉందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడానికి నిర్దిష్టమైన విధానాలు ఉంటాయని, వాటిని పక్కనపెట్టి రాజకీయ డిమాండ్లు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించే విషయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించడానికి వర్తించే విధానాన్ని అనుసరించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. దీనికి సంబంధించిన ప్రక్రియను ఆర్టికల్ 124(4) నిర్దేశిస్తుందని తెలిపారు. నిరూపిత దుర్వ్యవహారం లేదా అసమర్థత వంటి రాజ్యాంగబద్ధమైన కారణాలు ఉండాలి. పార్లమెంట్ ఉభయ సభల్లో నిర్దేశిత ప్రత్యేక మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందిన అనంతరమే రాష్ట్రపతి తొలగింపు ఉత్తర్వులు జారీ చేయగలరని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి అయినా, ప్రతిపక్ష నేత అయినా, ఏ రాజకీయ పార్టీ అయినా తమ వ్యక్తిగత లేదా రాజకీయ కోరికల మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించలేరని డా. బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడటానికే రాజ్యాంగం ఇటువంటి రక్షణలను కల్పించిందని వివరించారు.

రాహుల్ గాంధీకి ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై నిజంగా అభ్యంతరాలు ఉంటే, నిర్దిష్టమైన ఆరోపణలు, విశ్వసనీయమైన ఆధారాలతో సంబంధిత రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని సూచించారు. తీవ్రమైన ఆరోపణలు చేసేటప్పుడు ఆధారాలు చూపించాలి తప్ప, రాజకీయ నాటకీయతకు ప్రాధాన్యత ఇవ్వకూడదని హితవు పలికారు.

పార్లమెంటులో ప్రతిపక్ష నేత పదవి అత్యంత కీలకమైనదని, ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు రాజ్యాంగ పరిజ్ఞానం, వాస్తవాలపై అవగాహన, నిర్మాణాత్మక చర్చ అవసరమని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రతిని చేతిలో ప్రదర్శించడం కంటే దాని విలువలను, నిబంధనలను గౌరవించడం ముఖ్యమని అన్నారు."రాజకీయ కామెడీని ఆపండి.. రాజ్యాంగంపై అవగాహన పెంచుకోండి.. దేశ భవిష్యత్తుపై అర్థవంతమైన చర్చకు రండి" అని రాహుల్ గాంధీకి డా. బూర నర్సయ్య గౌడ్ సూచించారు.భారత్‌కు కావాల్సింది వాస్తవాలు, ఆధారాలు, నిర్మాణాత్మక విమర్శలతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యతాయుతమైన ప్రతిపక్షమని, రాజ్యాంగ సంస్థలను రోజువారీ రాజకీయ ఘర్షణలకు సాధనాలుగా మార్చే విధానం కాదని ఆయన పేర్కొన్నారు.

## యువత మత్తుకు దూరంగా ఉండి మైదానాల వైపు రావాలి

### ఎం. అనిల్ కుమార్ యాదవ్




హైద్రాబాద్ అక్టోబర్ 27;ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ క్రీడా శాఖ చేపట్టిన 'ఖేలో తెలంగాణ' కార్యక్రమంలో యువత, విద్యార్థులు నిరంతరం పాల్గొనాలని రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా క్రీడలు, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పిస్తున్న తెలంగాణ క్రీడా శాఖను ఆయన అభినందించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ముషీరాబాద్ నియోజకవర్గ విద్యార్థులు, యువతకు ఎం. అనిల్ కుమార్ యాదవ్ ఫిట్‌నెస్ ఛాలెంజ్ విసిరారు. జిఎంసిబి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు పిఆర్‌ఓ స్పోర్ట్స్ అథారిటీ సురేష్ కాలేరు తదితరులు పాల్గొన్నారు

## టి వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఝాన్సీ నియామకం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) రాష్ట్రఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఝాన్సీ నియమితులయ్యారు. (టివైజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు 'డా. తనుగుల జితేందర్ రావు"ఆదేశాల మేరకు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ "షేక్ మెహబూబ్" ఆధ్వర్యంలో ఝాన్సీని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు అనంతరం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, యువ జర్నలిస్టుల సంక్షేమం కోసం (టి వై జె ఎఫ్ )మరింతబలోపేతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తనకుఅప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఝాన్సీను అభినందించారు,ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజనల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కోనవేణురాష్ట్ర సెక్రటరీ జగత్ కృష్ణ, (టి వై జె ఎఫ్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ భాగయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెంబర్ తలారి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మంత్రివర్యులతో ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వక భేటీ..



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :సంగారెడ్డిపట్టణంలోని జిల్లామంత్రి శ్రీ,దామోదర్ రాజనర్సింహ స్వగృహంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామిని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులతో స్నేహపూర్వకంగా సమావేశమై పరస్పరం ఆత్మీయంగామాట్లాడుకున్నారు....

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ‘స్వేచ్ఛ రథం’

## రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె శిబిరానికి సంఘీభావం తెలిపిన తెలంగాణ గెజిట్ ఆఫీసర్స్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27 ములుగు** మంగళవారంములుగు జిల్లాలో గత 15 రోజులుగా కొనసాగుతున్న సమ్మె శిబిరానికి సంఘీభావం తెలుపడానికి ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెక్రెటరీ జీవన్ జాయింట్ సెక్రెటరీ దుర్గారావు ,రాజు మాట్లాడుతూ మీయొక్క డిమాండ్లు న్యాయమైనవి 21 ఏళ్లుగా సూర్యుడు తెల్లవారింది మొదలు మీయొక్క విధులు మొదలై సూర్యుడు అస్తమించే వరకు కూడా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి యొక్క అనారోగ్య సమస్యలు తీరుస్తూ వారికి ఎల్లవేళలా అందుబాటులో మేమున్నాము మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి అంటూ సేవ చేస్తున్న మీయొక్క డిమాండ్లు న్యాయమైనవి వాటిని తీర్చడంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వాటికి మా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ గారి ఆదేశానుసారం మేము కూడా మీ యొక్క డిమాండ్స్ నెరవేరే వరకు మా యొక్క పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నరహరి, కిరణ్, తిరుపతి, డాక్టర్ ప్రణీత్ ,విజయ్, వెంకటేష్ మల్లికార్జున్, స్వప్న, మానస, దీప్తి, కవిత, రాహుల్, ఝాన్సీ సౌమ్య, నిఖిల్, రజిని, భవ్య, లోకప్రియ, సుభాషిని, గంగాధర్, రోజా, జ్యోతి, రజిని, దీపిక ,దివ్య, దీప్తి, సతీష్ రవీందర్, తిరుపతిరెడ్డి ,ప్రవీణ్ కుమార్ నిఖిల్, ప్రదీప్ ,తిరుపతి ,రమణి, వాణి అలివేలు, రాహుల్, అనూష, హమీద సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ నిర్మూలనే లక్ష్యం.. జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం అక్టోబర్ 27:** అసంఘటిత రంగ కార్మికుల హక్కుల పరిరక్షణ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికులపై దోపిడీని అరికట్టడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ‘అసంఘటిత రంగ కార్మికుల స్వేచ్ఛ రథం’ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ జెండా







ఊపి రథాన్ని ప్రారంభించడంతోపాటు ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ డి. లక్ష్మీపతి, సహాయ కార్మిక అధికారులు రేణుక, గోపిరెడ్డి, సాయి సుమన్, ఆంజనేయులు, ఏహెచ్‌టీయూ ప్రతినిధులు ఖలీల్, వీరస్వామి, డీసీపీవో, వివిధ శాఖల అధికారులు, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులపై అవగాహనలి

స్వేచ్ఛ రథం ద్వారా వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఇటుక బట్టీల కార్మికులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసేవారు, వలస కార్మికులు, గృహ కార్మికులు తదితర అసంఘటిత రంగ కార్మికులకు వారి హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. కనీస వేతనాలు, సకాలంలో వేతన చెల్లింపులు, సురక్షిత పని వాతావరణం, సామాజిక భద్రతా ప్రయోజనాలు, వేతన బకాయిలపై ఫిర్యాదు చేసే విధానాలను వివరించనున్నారు.

వెట్టి చాకిరీ నిర్మూలనకు చర్యలులి

అప్పుల పేరుతో కార్మికులను బలవంతంగా పనిచేయించడం, బెదిరింపులకు గురిచేయడం, స్వేచ్ఛను హరించడం, చేసిన పనికి తగిన వేతనం చెల్లించకపోవడం వంటి దోపిడీ విధానాలను అరికట్టడంపై ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించనున్నారు. బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం--1976 ప్రకారం వెట్టి చాకిరీ నిషేధించబడిందని ప్రజలకు తెలియజేయనున్నారు. బాధితులను గుర్తించి వారికి విముక్తి, రక్షణ, పునరావాసం కల్పించే అంశాలపై అవగాహన కల్పించనున్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారంలి

అసంఘటిత కార్మికుల ఈ-శ్రమ్ నమోదు, అర్హులైన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అందే ప్రయోజనాలు, సామాజిక భద్రతా పథకాలపై సమాచారం అందించనున్నారు. అర్హులైన కార్మికులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవసరమైన నమోదు, దరఖాస్తు ప్రక్రియలపై మార్గదర్శకత్వం కల్పించనున్నారు.

జిల్లాలోని గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలు, నిర్మాణ ప్రాంతాలు, పారిశ్రామిక వాడలు, మార్కెట్లలో స్వేచ్ఛ రథం పర్యటించనుంది. ప్రజా సమావేశాలు, కరపత్రాల పంపిణీ తదితర కార్యక్రమాల ద్వారా కార్మికుల హక్కులపై చైతన్యం తీసుకురానున్నారు. కార్మికులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టనున్నారు.

వెట్టి చాకిరీ నిర్మూలనే లక్ష్యమని, కార్మికుల స్వేచ్ఛను కాపాడటం, వారి హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, యజమానులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి కార్మికులకు గౌరవప్రదమైన పని వాతావరణం, సామాజిక భద్రత కల్పించాలని పిలుపునిచ్చారు.

## లక్ష్య సాధనకు సమయపాలన కీలకం విద్యార్థినులకు కుతాడి తిరుపతి దిశానిర్దేశం



**వేములవాడ ప్రజాబలం (ప్రతినిధి అక్టోబర్ 27)** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ (ఐసీఐ) జాతీయ సమన్వయకర్త కుతాడి తిరుపతి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఆయన ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆలోచనా విధానం ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుందని, ఆలోచనలను సానుకూల దృక్పథంతో మలుచుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మనం నిరంతరం ఆలోచించే అంశాలు మన ప్రవర్తన, కార్యాచరణపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.

విద్యార్థులు తమ విలువైన సమయాన్ని అనవసరమైన విషయాలపై వృథా చేయకుండా చదువు, నైపుణ్యాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసంతో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని అన్నారు. చదివిన విషయాలను ఎక్కువ కాలం గుర్తుంచుకునేందుకు ఉపయోగపడే పలు జ్ఞాపకశక్తి మెళకువలను వివరించారు.

విద్యార్థులు నిత్యం కొత్త విషయాలను నేర్చుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పెద్దలను గౌరవిస్తూ మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. తమ ప్రతిభ, ప్రవర్తనతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిభతో పాటు అధ్యాపకులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్

**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )అక్టోబర్ 27** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లోని జిహెచ్ ఎంసిలో పారిశుద్ధ్య కార్మికులను దసరా పండుగకు ఇవ్వాల్సిన బహుమతులను తన సొంత ఖర్చులతో స్థానిక నాయకు లు సంఘ సేవకులు బలరాం యాదవ్ పారిశుద్ధ్యం పనులు చేసే మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ... సమయం సందర్భం అనేది ముఖ్యం కాదని ఎప్పుడైతే తన చెవి మీద ఫలానా జాగాలో వీళ్ళు బాధపడుతున్నారు ఈ విషయంలో అని తెలియగానే అక్కడికి చేరుకోవడం నా వంతుగా అందిన కాడికి సాయం చేసుకుంటా వెళ్తుండడం అలవా టుగా మారిందన్నారు.ఇందులో భాగంగా దసరా పండుగ కంటే ముందు నుండి పారిశుద్ధ్య కార్మికులైన మహిళలు సార్ మీ గుర్తుగా మాకి పండుగకి ఏదైనా చేయండి అని ఒకరిద్దరూ తెలియజేస్తే తాను తప్పనిసరిగా దసరా అయినా తర్వాత నేను తప్పనిసరిగా మిమ్మల్ని పిలిచి చీరల అందజేస్తానన్న మాట ప్రకారమే సుమారు 100 లోపు మహి ళలకు చర్యలను అందించి వారికి అభినందించడం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్థానిక సంఘ సేవకులు బలరాం యాదవ్ మీడియా ప్రతినిధులతో తన మనసులోని మాట ను తెలియజేశారు.




## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్ నమోదు చేసుకోవాలి. మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 27:**వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల నమోదు కార్యక్రమం గత ఐదు రోజులుగా ఓటరును నమోదు చేస్తున్నారు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ వైరా ఇన్చార్జి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ . స్థానిక నాయకుల సమన్వయంతో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.వైరాలో కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని, నమోదు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా నమోదు కావాల్సిన పట్టభద్రుల వివరాలు, కార్యకర్తలతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న నమోదులను వేగవంతం చేయాలని, ఏవైనా సాంకేతిక లేదా ఇతర సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించుకుంటూ, అర్హులైన పట్టభద్రులందరి నమోదు గడువులోగా పూర్తయ్యేలా సమన్వయంతో కృషి చేయాలనిఆమె సూచించారు. నవంబర్ 6 తారీకు లోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఆమె సూచించారు. అదేవిధంగా శాంతినగర్ లో నిర్వహిస్తున్న పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆమె పరిశీలించి తగు సూచనలు చేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి వీరం శెట్టి సీతారాములు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్ ఒకటో వార్డు 20వ వార్డు కౌన్సిలర్లు మొరుశ్రీకాంత్ ఉంద్రు వరలక్ష్మి రాచబండి బలరామయ్య బత్తుల సుమతి పొదిలి హరినాథ్ వుంద్రు శ్యాంబాబు కొల్లి రమేష్ నారపోగు రవి జాలాది తిరుపతిరావు తోటకూర శ్రీకాంత్ పువ్వాళ్ళ రాము కర్నాటి హనుమంతరావు కంభంపాటి సత్యనారాయణ వీరయ్య రమేష్ కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ అవకాశం మహిళలకు చేయూత.. ఇస్తున్న సంఘసేవకురాలు అంజలి



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 27:**సమాజ అభివృద్ధి మహిళా అభివృద్ధితో ముడిపడి ఉందని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనిమహిళలకు స్వయం సమృద్ధి కావాలని ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశాల్ని కల్పిస్తూ మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్న సంఘ సేవకురాలు అంజలి నేతృత్వంలో ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఖమ్మం ఘట్టయ్య సెంటర్లోని బోడెపుడి స్థూపం పక్కన టైలరింగ్ తో పాటు మహిళలకు ఆర్థికంగా స్వయం సమృద్ధి కావాలని వారికి శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆమె అన్నారు. ఈ టైలరింగ్ శిక్షణకు ఖమ్మం నగరంలో ఉన్న మహిళలు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు. చావా లావణ్య ఈ ఫోన్ నెంబర్ లో 8520846888 సంప్రదించాలని కోరారు.

## నడిరోడ్డుపై చైన్ స్నాచర్ల హల్ చల్

నల్గొండ గుర్తు తెలియని దుండగులు మహిళపై కట్టర్‌తో దాడి చేసి 3 తులాల పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. కట్టంగూరు మండలం చెరువు అన్నారం స్టేజి వద్ద ఘటన చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై కొడుకుతో కలిసి బైక్‌పై వెళ్తున్న హిమబిందుపై దాడి జరిగింది. నకిరేకల్ నుంచి ఆటిపాముల వైపు వెళ్తుండగా ఎదురుగా బైక్‌పై హెల్మెట్లు ధరించి ముగ్గురు దుండగులు వచ్చారు. బాధితురాలి బైక్‌ను ఢీకొట్టి తల్లీకొడుకులను రోడ్డుపై పడేసారు. వెంట తెచ్చుకున్న కట్టర్‌తో మెడలోని 3 తులాల బంగారు పుస్తెలతాడు కట్ చేసి పరార్ అయ్యారు. ఘటనలో మహిళ చేతులకు గాయాలు అయ్యాయి. బాధితురాలు కట్టంగూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

# శ్రీ రామ్ నగర్ కాలనీలో వన్ డే వన్ వార్డు నిర్వహించిన మున్సిపల్ డి.సి



గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 27 అక్టోబర్ 2026నార్సింగి మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మరెడ్డి, మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున శ్రీ రామ్ నగర్ కాలనీ కమ్యూనిటి హాల్ లో వన్ డే వన్ వార్డు కార్యక్రమం, అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యనారాయణ, కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు శివ రామకృష్ణ, ఆర్గనైసింగ్ కార్యదర్శులు శ్రీకాంత్, విజయ్ కుమార్ మరియు కోశాధికారి కృష్ణల సమక్షంలో జరిగినది, ఇట్టి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు వీధి దీపాలు, రోడ్డు మరమ్మతులు, కుక్కల బెడద, స్పీడ్ బ్రేకర్ లు, ట్రాఫిక్ సమస్య తదితర విషయాలు వెల్లడీయగా అన్నింటికి సావధనంగా సమాదానం చెబుతు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిటీజన్స కౌన్సిల్ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సభ్యుడు దిలీపు కక్కడ తో పాటు స్థానికులు ముత్తశీగి లక్ష్మయ్య, బుధోలు బాబు, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లాఅధ్యక్షులుమహేందర్




వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కె ఎమ్ ఎస్) ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద నిరసన కర్యక్రమం చేపట్టడం జరిగిందిఈ సందర్భంగా ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ మాట్లాడుతూ.

వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వర్షాభావంతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం వెంటనే ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

రైతుల యొక్క పాత రుణాలను మాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలి. వ్యవసాయానికి 16 గంటల విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలి. మేత కోసం అల్లాడుతున్న పశువులకు పశుగ్రాసం మరియు పశువులకు త్రాగునీటిని ఏర్పాటు చేయాలి. పంటలు నష్టపోవడంతో గ్రామాలలో వ్యవసాయ పనులు తగ్గిపోవడం వల్ల వ్యవసాయ పనులులేకఅల్లాడుతున్నటువంటి ప్రజలకు వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభించి ఆదుకోవాలి అదేవిధంగా ఉపాధి హామీ కూలి రేట్లు కూడా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలి. నిత్యావసర సరుకుల ధరలన్నీ కూడా పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు తగ్గించాలి. జిల్లావ్యాప్తంగా రైతులను, వ్యవసాయ కూలీలను, కౌలు రైతులను ఆదుకోవడానికి అవసరమైనటువంటి ఏర్పాట్లు చేసి వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ నాయకులు రాములు,గోపాల్, శ్రీకాంత్, జైపాల్, కృష్ణ , బాలరాజ్ ,ప్రమోద్ దితరులు పాల్గొన్నారు.

# కార్వాన్ నుండి శబరిమలకు పాదయాత్ర బయలుదేరిన శ్రీను గురుస్వామి బృందం



కార్వాన్ అన్నపూర్ణ టెంపుల్ నుండి శ్రీను గురు స్వామి నేతృత్వంలో 60 మంది అయ్యప్ప మాల వేసి పాదయాత్రకు బయలుదేరారు ఈ యాత్ర లో భక్తులు భారీ ర్యాలీగా విచ్చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఉల్కుందాకర్, భారతీయ జనతా పార్టీ నిజాం కాలనీ అధ్యక్షులు గోగి కార్ బాలాజీ, జి కార్తీక్, ఈ కరుణాకర్, పి క్రాంతి కుమార్, శ్రవణ్, చింటూ శంషాబాద్ తదితరులు పాల్గొన్నారు

## తుమ్మలపల్లి గ్రామ సమైక్య భవనానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కర్ని రాజు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలంతుమ్మలపల్లి గ్రామంలో వి బి జి రాంజీ గ్రాంట్ నుండి ఎస్ ఎస్ జి గ్రామ సమాఖ్య భవనము 10 లక్షల గ్రాంట్ తో మంజూరు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రాజు అధ్యక్షతనలో భూమి పూజ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శాంత, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనురాధ, గ్రామ మహిళా సంఘాల మహిళలు, పంచాయతీ కార్యదర్శి రాణి, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, వార్డు మెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్‌కు భూమి పూజ

## ముప్వా యూత్ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి పోటీలు




సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27: సత్తుపల్లిలో నేటి నుంచి 30 వరకు నిర్వహించనున్న 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ మంగళవారం సంప్రదాయబద్ధంగా క్రీడా సామగ్రికి ఆయుధ పూజ నిర్వహించారు. మాజీ టీజీఐడీసీ చైర్మన్ ముప్వా విజయబాబు ఆధ్వర్యంలో ముప్వా యూత్--సత్తుపల్లి ఈ పోటీలను నిర్వహిస్తోంది.



మహిళా క్రీడాకారిణులు తమ ప్రతిభను చాటుతూ పోటీల్లో విజయాలు సాధించాలని, టోర్నమెంట్ ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించడం, రాష్ట్రంలో కబడ్డీ క్రీడాభివృద్ధికి తోడ్పడటమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

28 నుంచి 30 వరకు పోటీలు

సత్తుపల్లి--వేంసూరు రోడ్డులోని రాణి సెలబ్రేషన్స్ వేదికగా అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా కబడ్డీ జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నాయి. ఈ కార్యక్రమంలో కటికాల క్రిస్టఫర్ బాబు (రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం జిల్లా కార్యదర్శి), కె. స్వాతిముత్యం (రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి), చి. సుధాకర్ (ఖమ్మం జిల్లా సంయుక్త కార్యదర్శి), పత్రికా ప్రతినిధులు, సత్తుపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామస్థాయి నాయకులు, పలువురు సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముప్వా విజయబాబు అభిమానులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం.. మహిళా శక్తికి గౌరవం.. సత్తుపల్లి ఖ్యాతికి మరో మైలురాయి!

# మహిళల కబడ్డీ పోటీలకు ఎమ్మెల్యే రాగమయికి ముప్వా ఆహ్వానం!

## మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, మాజీ టీజీఐడీసీ చైర్మన్ ముప్వా విజయబాబు ఆధ్వర్యంలో ముప్వా యూత్--సత్తుపల్లి నిర్వహిస్తున్న 73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను ముప్వా విజయబాబు ఆహ్వానించారు.

ఈ సందర్భంగా టోర్నమెంట్ వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేస్తూ, మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించడం, రాష్ట్రస్థాయిలో కబడ్డీ క్రీడాభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు హాజరై క్రీడాకారిణులకు ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాది చెన్నారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముప్వా విజయబాబు, ఎమ్మెల్యే మట్టా రాగమయి అభిమానులు పాల్గొన్నారు.

# మర్పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం మర్పల్లి సర్పంచ్ మధుగు రామేశ్వర్

## 30 లక్షలతో దాన్యము నిలువ గోదాం భూమి పూజ



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం మర్పల్లి టౌన్ లోవిబిజి రాంజీ గ్రాంట్ 30 లక్షల రూపాయలతో ధాన్యపు నిలువ గోదామును మర్పల్లి మండలం నకు ఒకటి మంజూరి అయినది కావున 30 లక్షల నిల్వ గోదాము స్థలము కు పూజా నిర్వహించిన గ్రామ ప్రథమ పౌరులు గ్రామసర్పంచ్ మధుగు రామేశ్వర్,ఎంపీడీవో శాంత, డిఇ శ్రీనివాస్, ఏఈ నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీవో అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, వార్డు మెంబర్లు గ్రామస్తులు గ్రామ ప్రజలు యువకులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నట్టు గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ తెలిపారు సాధ్యమైనంత వరకు నా వంతు కృషిగా పెద్దల సహకారంతో అధికారుల సహకారంతో మరియు వికారాబాద్ శాసనసభ్యులు ప్రీయతమ నాయకులు గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ గారి సహకారంతో మర్పల్లి గ్రామాన్ని జిల్లాలోని మడల్ గ్రామంగా ఉండాలనినా కోరిక కావున గ్రామ ప్రజలు పెద్దలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు

# సేవారత్న అవార్డుకు పోలిశెట్టి శివకుమార్ ఎంపిక!

### 18 ఏళ్లుగా సామాజిక సేవలో విశేష కృషి..

### డిసెంబర్ 20న నరసరావుపేటలో అవార్డు ప్రదానం



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27:** సత్తుపల్లి పట్టణానికి చెందిన పోలిశెట్టి శివకుమార్ 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మకమైన సేవారత్న అవార్డు అందుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావుపేటకు చెందిన విశ్వజనని ఫౌండేషన్ వివిధ రంగాల్లో సామాజిక సేవలందిస్తున్న వారిని గుర్తించి ఏటా అందించే ఈ అవార్డుకు శివకుమార్‌ను ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం, చింతలపూడి బీజేపీ అధ్యక్షుడు, ఫౌండేషన్ సభ్యుడు మాడా ఉమామహేశ్వరరావు తెలిపారు.

సత్తుపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో గత 18 సంవత్సరాలుగా పోలిశెట్టి శివకుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, ఆర్యవైశ్య సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, అనాథలు, నిరుపేదల అంత్యక్రియల నిర్వహణలోనూ తనవంతు సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన విశ్వజనని ఫౌండేషన్ సేవారత్న అవార్డుకు ఎంపిక చేసింది.

డిసెంబర్ 20న నరసరావుపేటలో నిర్వహించనున్న విశ్వజనని ఫౌండేషన్ వార్షికోత్సవ కార్యక్రమంలో శివకుమార్‌కు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు సంస్థ బాధ్యులు వెల్లడించారు.

సేవలకు గుర్తింపు రావడం ఆనందంగా ఉంది: శివకుమార్

సేవారత్న అవార్డుకు ఎంపిక కావడం పట్ల పోలిశెట్టి శివకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి సహకరించిన మిత్రులకు, సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య పెద్దలకు, పట్టణ ప్రముఖులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎల్లినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

### - ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - దిగ్వాల్ భూ సమస్యలను పరిష్కరించాలి

### - అధికారులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచనలు

**జహీరాబాద్, అక్టోబర్ 27 ప్రజాబలం ప్రతినిధి:** ఎల్లినో ప్రభావం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అధికారులను ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు.







అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

ఇందిరమ్మ ఇళ్ల పథకంతోపాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి పక్షపాతం లేకుండా అందించాలని మాణిక్‌రావు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

దిగ్వాల్ భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామ పరిధిలోని భూ సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ పరిధిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ)కు అనుకూలంగా మొత్తం 782.22 ఎకరాల అసైన్డ్, పట్టా భూముల సేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 572.01 ఎకరాల అసైన్డ్ భూములు, 210.21 ఎకరాల పట్టా భూములు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ భూములకు సంబంధించి కొన్ని సర్వే నంబర్లు, పట్టాదారుల వివరాలు, భూముల హక్కులు, వారసత్వంగా లేదా ఇతర మార్గాల్లో భూములు సంక్రమించిన విధానంపై స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని సర్వే నంబర్ల పరిధిలో అటవీ, వక్ఫ్ భూములు ఉన్నట్లు నివేదికల్లో ప్రస్తావించినందున సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

భూ సేకరణ ప్రక్రియలో రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూముల వాస్తవ స్థితిగతులను నిర్ధారించాలని మాణిక్‌రావు కోరారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు. దిగ్వాల్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, అన్ని అంశాలను పారదర్శకంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాలాజీ స్కూల్ 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సికింద్రాబాద్: బాలాజీ స్కూల్ బౌధనగర్ 1984,85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈ రోజు సికింద్రాబాద్‌లోని డెక్కన్ క్లబ్‌లో ఆనందోత్సాహాల మధ్య బిల్డర్ దాయానంద్ నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఆత్మీయంగా గడిపారు.

పాఠశాల రోజుల్లోని మధురానుభూతులు, స్నేహితులతో కలిసి చేసిన అల్లరి, అప్పటి విశేషాలను పరస్పరం పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. చదువు పూర్తయి దశాబ్దాలు గడిచినా తమ మధ్య స్నేహబంధం చెక్కుచెదరకుండా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

కాలక్రమంలో ఎవరి జీవితాల్లో వారు స్థిరపడినా, పాత స్నేహితులను మళ్లీ కలుసుకోవడం ప్రత్యేక అనుభూతిని కలిగించిందని నిర్వాహకులు మోహన్,రాజకుమార్,సత్యం గౌడ్ పేర్కొన్నారు. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల మధ్య ఆత్మీయతను మరింత పెంపొందించడంతో పాటు, పాత జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసుకునే వేదికగా నిలిచింది.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుంటూ, భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. బాలాజీ స్కూల్ 1984 బ్యాచ్ స్నేహబంధం ఎప్పటికీ కొనసాగాలని అభిలషించారు. దశాబ్దాలు గడిచినా చెక్కుచెదరని స్నేహానికి ఈ ఆత్మీయ సమ్మేళనం నిదర్శనంగా నిలిచింది.

# మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన ప్రకారం

### షాపల్లి గ్రామం లోనీ ప్రభుత్వ పాఠశాల సందర్శించిన ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, స్టేట్ RTA డైరెక్టర్ వసంత శ్రీనివాస్ సర్పంచ్ రామ్ దేని రాజు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27 ఏటూరు నాగారం** మంగళవారం పార్టీ సమావేశం అయిన తర్వాత మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్కూల్లో ఉన్న సమస్యలను హెడ్మాస్టర్ ను పిల్లలను అడిగి తెలుసుకోవడం జరిగింది



సమస్యల మీద ఉన్నంత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని నాయకులు తెలియజేసినారు

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ మండలం మాజీ ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేల వినయ్ కుమార్, మా అధినాయకుడు దొంగిరి మధు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్ణ సత్యం,సర్పంచ్ గద్దల నవీన్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొండ గొర్ల పోషయ్య,, కుక్కల రాముడు అమృత గౌరవ అక్క మాదాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# అర్ణబ్ తుపాను ఎఫెక్ట్..

## తెలంగాణలో వర్ష సూచన

హైదరాబాద్ అర్ణబ్ తుపాను ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం వుంది. 100?120 మి.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశముంది. గంటకు 50?60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు వున్నాయి. వరంగల్, కరీంనగర్‌లో 30 మి.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం వుంది. హైదరాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తేలికపాటి వానలు కురవనున్నాయి. ఇతర జిల్లాల్లోనూ అక్కడక్కడ వర్షాలు పడే ఛాన్స్ వుంది. అక్టోబర్ 30 తర్వాత హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో మళ్లీ వానలు కురవనున్నాయి.

# ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని.. విజయంవైపు సాగాలి

### క్రీడాస్ఫూర్తితో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27 జాకారం**మంగళవారం ములుగు జిల్లా జాకరం గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థినీ విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి ఆటలను ప్రారంభించారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓడిపోయినంత మాత్రాన బాధపడాల్సిన అవసరం లేదని, లోపాలను సరిదిద్దుకొని మరింత పట్టుదలతో సాధన చేయాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు.

జిల్లాలోని 11 పీఎం శ్రీ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్--14, అండర్--17 బాలబాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీతోపాటు 100, 200, 400 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జాకరం పాఠశాల ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. విజేతలకు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు, ట్రోఫీలు అందజేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని, వారి సమగ్ర వికాసానికి దోహదపడతాయని అన్నారు. జాకరం పాఠశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎ. వెంకటేశ్వర్లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్‌ఐ ములుగు జిల్లా కార్యదర్శి వి. జగదీష్, జిల్లా పీఈటీఏ అధ్యక్షులు గుండెబోయిన మల్లయ్య, కార్యదర్శి బటూరి వేణు, జాకరం పీడీ వెంకట్‌రెడ్డి, పీఈటీలు చంద్రకళ, నాగేందర్, రాజు, దీప్తి, కవిత, లక్ష్మీనారాయణ, అవినాష్, పద్మశ్రీ సుహాసి, కృష్ణ శరత్‌రెడ్డి, పీఎం శ్రీ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ ను ఢీకొట్టిన కారు..మహిళకు గాయాలు

కంచికచర్ల మండలం కీసర బిజెటి స్కూల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కైకలూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఏపీ 39 కెఏ 8254 కారు డివైడర్‌ను ఢీకొట్టింది.ఎదురుగా వెళ్తున్న లారీ ఒక్కసారిగా స్లో అవ్వడంతో బ్రేక్ వేయగా కారు అదుపుతప్పి పల్టీ కొట్టిందని డ్రైవర్ తెలిపాడు. కారులో నలుగురు ఉండగా ఒక మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. కీసర టోల్ అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురు క్షేమంగా బయటపడ్డారు..

# ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలి.

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27 కలెక్టరేట్** మంగళవారం ములుగు కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి హామీ విభాగాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎల్‌నినో సన్నద్ధత, తాగునీటి వసతులు, జలసిరి పనులు, ఉపాధి కూలీల హాజరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పనిదినాల కల్పన తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 15



నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లాలోని అన్ని ఆవాసాల్లో తాగునీటి సరఫరా మౌలిక వసతులపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

గ్రిడ్ ద్వారా ఆవాసాలు, పట్టణ ప్రాంతాలకు అందుతున్న శుద్ధి చేసిన నీటి సరఫరాతోపాటు, గ్రామాల్లో ప్రతి ఇంటికీ నీరు చేరుతున్న తీరును పరిశీలించాలని ఆదేశించారు.

ప్రత్యేక కార్యాచరణకు ముందుగా నవంబర్ రెండో వారంలోగా మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇంట్రా, గ్రిడ్ ఏఈలు, ఏఈఈలు, ఎంపీఓలు, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో మండల బృందాలను ఏర్పాటు చేసి, రోజువారీ పర్యటనల ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులైన్లు, స్లూయిస్ వాల్వుల వద్ద లీకేజీలను అరికట్టాలని సూచించారు. ఓవర్‌హెడ్ నీటి ట్యాంకులను నిర్ణీత తేదీల్లో శుభ్రపరచడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ట్యాంకుల మ్యాన్‌హోల్ మూతలు, కీటకాలు ప్రవేశించకుండా ఉండే వెంటిలేటర్ల జాలీలు, మెట్ల పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు.

నీటి శుద్ధికి క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ వినియోగిస్తూ, సరఫరా చివరి ప్రాంతంలో అవశేష క్లోరిన్ స్థాయిని పరీక్షించాలని సూచించారు. అవసరమైన బ్లీచింగ్ పౌడర్ నిల్వలు అందుబాటులో ఉంచాలని, ప్రతి ఇంటి నల్లా కనెక్షన్ పనిచేసేలా చూడాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు నీటి ట్యాంకర్లను సిద్ధంగా ఉంచడంతోపాటు నిర్వహణ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.

భూగర్భ జలమట్టాలు తగ్గడం, స్థానిక నీటి వనరులు ఎండిపోవడం, తాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న ఆవాసాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి వనరుల స్థిరత్వం, సరఫరా వ్యవస్థ సామర్థ్యం, నీటి నిల్వ సదుపాయాలు, స్థానిక ప్రత్యామ్నాయ వనరులను అంచనా వేయాలన్నారు. సమస్యాత్మక ఆవాసాల వివరాలను కార్యాచరణ ప్రణాళికతో సహా సంబంధిత ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేపట్టేలా గ్రామ పంచాయతీలకు సూచనలు ఇవ్వాలన్నారు.

మండల బృందాలు ఆవాసాల వారీగా రోజువారీ నివేదికలను మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ, జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని సూచించారు. వాటిని క్రోడీకరించి జిల్లా స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పెండింగ్ సమస్యలను అవసరానికి అనుగుణంగా మండల, జిల్లా స్థాయి సమావేశాల్లో పరిష్కరించాలన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్షిస్తూ గ్రామ పంచాయతీలు, ఆవాసాల వారీగా కూలీల హాజరును పరిశీలించి, తక్కువగా ఉన్న చోట పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ఉపాధి పనిదినాల కల్పన, సంబంధిత వివరాల నమోదుపై దృష్టి సారించాలన్నారు. గత పనుల చెల్లింపుల్లో ఆలస్యం, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుకు సంబంధించిన సమస్యలను అధికారులు వివరించారు.

నీటి కుంటలు, ఇందిరా జలప్రభ, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వర్మీ కంపోస్టు ట్యాంకులు తదితర పనులకు అంచనాల సమర్పణ నుంచి అనుమతుల మంజూరు వరకు ప్రతి దశను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సిబ్బంది సహకారంతో ఈ ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయించే బాధ్యత ఎంపీడీఓలదేనని స్పష్టం చేశారు.

అధికారులు ఉదయం నుంచే క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులు, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని సూచించారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి పంచాయతీల వారీగా లక్ష్యాలు కేటాయించాలని, తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన పురోగతి చూపాలని ఆదేశించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓలు కూడా తమ మండల పనులపై పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి అందుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. సంతకాల ఫోర్జరీ వంటి తీవ్రమైన ఆరోపణలను సాధారణ పొరపాట్లుగా పరిగణించరాదని స్పష్టం చేశారు. సిబ్బంది తమకు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా పర్యవేక్షించాలని, ఉద్దేశపూర్వక నిర్లక్ష్యాన్ని సహించబోమని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఆర్ డి ఓ రవీందర్, డి పి ఓ వెంకయ్య, ఆర్ డబ్ల్యూఎస్ సునీత, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి, ఏపీఓలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం నిల్వలు, ధరలపై అధికారుల నిఘా

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబరు 27:** బియ్యం నిల్వలు, సరఫరా, ధరల విషయంలో వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా పౌరాటసేవల అధికారి సూచించారు. మంగళవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మార్కెట్‌లో బియ్యం లభ్యత, ధరలు, నిల్వల పరిస్థితిపై చర్చించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బియ్యం సరఫరాను కొనసాగించాలని, అవసరమైన నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారి సూచించారు. కృత్రిమ కొరత సృష్టించడం, అక్రమంగా నిల్వలు చేయడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యాపారులు తమ దుకాణాల్లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి, బియ్యం రకం, నిల్వలు, ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు.మార్కెట్‌లో నిబంధనల అమలును పరిశీలించేందుకు తనిఖీలు నిర్వహిస్తామని, ఉల్లంఘనలు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బియ్యం సరఫరా సజావుగా సాగేందుకు వ్యాపారులు అధికారులకు సహకరించాలని కోరారు.

# అర్నబ్ తుపానుపై అప్రమత్తంగా ఉండాలి.

### మండలాల్లోనే అధికారులు అందుబాటులో ఉండాలి.

### పంటల రక్షణ, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి.

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27 కలెక్టరేట్** మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో గూగుల్ మీట్ నిర్వహించి మండలాల వారీగా ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం అక్టోబర్ 28 ఉదయం 8:30 గంటల నుంచి 29 ఉదయం 8:30 గంటల వరకు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలతోపాటు కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 50--60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయని, 30వ తేదీ ఉదయం వరకు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.

రాబోయే మూడు రోజుల పాటు అధికారులు తమ ప్రధాన కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని సిబ్బందికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రాత్రి వేళల్లో స్పందించేందుకు ప్రతి మండలంలో ఒక సీనియర్ అధికారిని నియమించి, వారి పేరు, ఫోన్ నంబరుతోపాటు విధుల్లో ఉండే సిబ్బంది వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించాలని సూచించారు.

రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. వరద ముప్పున్న ప్రాంతాల్లోని గర్భిణులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు.

అగ్నిమాపక, మత్స్య, నీటిపారుదల శాఖలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన ప్రాంతాల్లో పడవలు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏటూరునాగారం చేరుకుందని తెలిపారు.

గోదావరికి ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహాన్ని నిరంతరం అంచనా వేయాలని ఆదేశించారు. స్థానిక వాగులు తక్కువ సమయంలోనే ఉప్పొంగే ప్రమాదమున్నందున జంపన్నవాగు, దయ్యాలవాగు, జీడివాగు, గుండ్లవాగు ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. చెరువు కట్టలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అవసరమైన చోట రాకపోకలను నియంత్రించాలని సూచించారు.

ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలే ప్రమాదమున్నందున సంబంధిత శాఖలు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రజలు ఉరుములు, మెరుపుల సమయంలో పక్కా భవనాల్లో ఆశ్రయం పొందాలని, చెట్ల కింద నిలబడవద్దని, వాగులు, వరద ప్రవాహాలను దాటవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహా విప్లవ వీరుడు కొమరం భీమ్

### మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27 మంగపేట** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగళవారం మంగపేట మండల కేంద్రంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వీర యోధుడు కొమరం భీమ్ 87వ వర్ధంతి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు.“జల్,జంగిల్,జమీన్ “ (నీరు,అడవి,భూమి) అనే నినాదంతో పాటు,“మా పాలన -- మా రాజ్యం” అనే ఆశయంతో ఆదివాసీ ప్రజలను ఏకం చేసి,వారి హక్కుల పరిరక్షణ కోసం ధైర్యంగా పోరాడిన మహా విప్లవ వీరుడని పేర్కొన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి,త్యాగం,ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు,ఆత్మగౌరవం,స్వయం పాలన సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రాచల సీతరామ చంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,రాజుపేట మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్ రావు,యాలం రమేష్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంపెల్లి వీరస్వామి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ,పూణెం ప్రశాంత్,మండల నాయకులు గూడూరు రంజిత్,కబ్బాక లక్ష్మణ్,బిలుపాటి నరేశ్,బూర్గుల సతీష్,దాసరి ఎల్లయ్య,బోడ రామచంద్రం,రావుల కేశవరావు,లంజపెల్లి రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 27** ములుగు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా మంగళవారం ములుగు జిల్లాలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీస్ విధి నిర్వహణలో ప్రజల శాంతి భద్రతల కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించిన జిల్లా ఎస్పీ

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం ములుగు డి.ఎస్.పి రవీందర్ ములుగు సిఐ సురేష్ ఎస్సైలు పస్రా తాజోద్దీన్ నార్లాపూర్ కమలాకర్ తాడువాయి వెంకటేశ్వర్లు ఆర్ఎస్ఐలు కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ పాల్గొన్నారు

# పేదల సొంతింటి కళ సాకారం చేసిన సీనన్న

## నేడు రాష్ట్రవ్యాప్తంగా పొంగులేటి జన్మదిన వేడుకలు





రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలను నేడు ఘనంగా నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు రెడీ అయ్యారు భారీ కటౌట్లు ఫ్లెక్సీలు పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు ఉమ్మడి జిల్లాలోని పొంగులేటి అభిమానులు పార్టీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు సిద్ధమయ్యారు మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన పొంగులేటి చిన్నతనం ఉండే చురుగ్గా ఉండేవాడు చిన్న చిన్న కాంట్రాక్టులు చేస్తూ ఏ వన్ కాంట్రాక్టర్ గా చేసుకుంటూ నేడు మంత్రి దాకా ఎదిగాడు జనం గుండెల్లో చోటు సాధించుకుంటూ ముందుకు వెళు _న్నాడు

మరణించిన కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయలు సాయం అందిస్తున్నాడు అంతేకాదు అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్తున్నాడు కష్టం వచ్చిన కుటుంబం కలిసినప్పుడు వాళ్లకు ఏ విధమైన సాయం అందించాలో ఆ విధంగా సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నాడు తన తండ్రి పేరు మీద అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెలో చెరగని నేతగా ముద్ర వేసుకున్నాడు

పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అంతేకాకుండా గతంలో ఖమ్మం మున్నేరు వరద ప్రభావం వల్ల అనేక గ్రామాలు వరద నీటిలో కొట్టుకో పోవడం జరిగింది మళ్లీ వరదలు రాకుండా మున్నేరు చుట్టూ రిటర్నింగ్ వాల్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది దానిలో భాగంగా ఎప్పటికప్పుడు అధికారులకు తగిన సూచనలిస్తూ ముందుకు వెళ్తున్నాడు పాలేరు నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో మరియు ఇంజనీరింగ్ కాలేజ్ మరియు నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ఆదికాలకు పలు సూచనలు ఇస్తున్నాడు గ్రామీణ ప్రాంతాలలో సైడ్ రైన్ రోడ్లు నిర్మిస్తున్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి ప్రజలకు సేవ చేస్తున్నాడు ఇలాంటి నాయకుడు పాలేరు ప్రజలకు దొరకడం తన భాగ్యమని అనుకుంటున్నారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి తన శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు మీటింగ్ ఏర్పాటు చేసుకుంటూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ముందుకు వెళ్తున్నాడు

సెలక్షన్స్ లో గాని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నాడు అంతేకాకుండా రెవిన్యూ విభాగంలో కూడా భూభారతి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కూడా మంత్రి క్రియాశీలకంగా వ్యవహరించారు సమాచార శాఖ మంత్రిగా ఉంటూ ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు ఇస్తూ మిడియా అకాడమి ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో మరణించిన జర్నలిస్ట్‌లకు లక్ష రూపాయలు నామినికు ప్రతినెల 3000 పిన్షన్ 5 సంవత్సరాల పాటు ఆ కుటుంబంలో చిన్న పిల్లలు ఎల్‌కేజీ నుంచి పదవ తరగతి వరకు చదువుకునే పిల్లలు ఉంటే ఇద్దరు పిల్లలకు ప్రతినెల వేయ్యి రూపాల చొప్పున 2000 వరకు ఇవ్వడం జరుగుతుంది. విదినిర్వహణలో ఉన్న జర్నలిస్ట్‌లకు యాక్సిడెంట్ జరిగినట్టయితే 50వేలు ఇవ్వడం , జర్నలిస్ట్‌లు తమ పై చదువులకోరకు భారతదేశంలో అయితే లక్ష రూపాలు విదేశాలకు వెళ్ళి చదువుట కొరకు 5లక్షల రూపాయిలు ఇచ్చుచున్నారు.

జర్నలిస్ట్‌లకు శిక్షణ తరగతులు ఏర్పాటుచేయడం మరియు ఇప్పుడు భారతదేశం ఎదుగుతున్న దిశలో ఏఐ యుగం మొదలయ్యింది. దానికి దగ్గట్టుగా జర్నలిస్ట్‌లకు ఏఐ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతున్నది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముందుకు తీసుకు వెళ్తున్నాడు

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి నారాయణపురం గ్రామం కల్లూరు మండలం**

**ఖమ్మం జిల్లా తెలంగాణలో జన్మించారు**

**అతను 2014 నుంచి 2019 దాకా ఖమ్మం ఎంపీగా పని చేశారు**

**2023 లో పాలేరు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు ప్రస్తుతం మంత్రిగా**

**కొనసాగుతున్నారు**

**తల్లిదండ్రుల పేరు రాఘవరెడ్డి స్వరాజ్యం**

**భార్య పేరు మాధురి**

**కుమారుడు (హర్షారెడ్డి), కుమార్తె (సప్ని).**

**తెలంగాణా**
**రాష్టంలో పేద ప్రజలకు సొంతింటి కల**
**నేరవేర్చడంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**
**రాష్ట వ్యాప్తంగా పేదల గుండెల్లో నిలిచేపోయే**
**విధంగా వారి కళను నేరవేర్చి పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి**
**పేరును పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల సీనన్నగా పలకడం మొదలు పెట్టారు.**
**తెలంగాణా రాష్ట విలువైన భూములో రాష్ట రాజధానిలో నియోజక వర్గాల వారిగా**
**ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఏలాంటి భేదాలు చూపకుండా**
**పార్టీల కతీతంగా ప్రజల సమక్షంలో లాటరీ**
**పద్దతిలో ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్ పెట్టుకున్న వారితోనే లాటరీని తీయించడం వలన**
**ఇందులో ఏలాంటి మతలబు లేదు**
**అని ప్రజలతోనే మెప్ప పొందిన**
**మంత్రి పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి అనడంలో అతిశేయోక్తి లేదు.**
**తెలంగాణా ప్రజలకు**
**ధరణి భాదలను తొలగించి**
**భూభారతిని తీసుకుని వచ్చి కష్టాలు**
**తీర్చిన మంత్రి పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి**














Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com